ధరన్నే అందం! దూదికన్న సుకుమారం! అన్నిటికన్నా నాణ్యం!
క్వీన్ బ్రా
ఎగ్జిబిషన్‌లోని మాస్టాల్‌ని సందర్శించండి
QUEEN BRA

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA | Simultaneously Published From VIJAYAWADA & HYDERABAD | Regd. H/VJ No. 49

సంపుటం: 78; సంచిక: 27 ఉదయం * * * | విజయవాడ శనివారం 27-4-91 | పుటలు: 8, వెల: రు. 1-30పైసలు

రుచిలో నెం.1 క్వీన్ వక్కపొడి
దక్షిణ భారతదేశపు నెం 1 వక్కపొడి

ఆఖరిరోజున హడావుడిగా నామినేషన్‌లు

ఎన్నికలబరిలోరికార్డుస్థాయిలోఅభ్యర్థులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 : పదవ లోక్‌సభ, ఏడురాష్ట్రాల శాసన సభలకు జరుగనున్న ఎన్నికల నామినేషన్‌ల దాఖలు ఘట్టం శుక్రవారం మధ్యాహ్నం ముగిసింది. వివిధ రాష్ట్రాల నుండి అందిన అసంపూర్ణ సమాచారం ప్రకారమే అయినప్పటికీ ఈసారి రికార్డు స్థాయిలో అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేశారు. రేపు నామినేషన్‌ల పరిశీలనా జరుగుతుంది. ఆ తర్వాత రెండు రోజుల వరకు నామినేషన్‌లు ఉపసంహరించుకోవచ్చును. ఈ కార్యక్రమం పూర్తయిన తర్వాత వాస్తవంగా పోటీలో మిగిలిన అభ్యర్థుల సంఖ్య వివరాలు తెలుస్తాయి.

లోక్‌సభతో పాటు శాసనసభ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలలో కేరళ, తమిళనాడు, పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్,అస్సాం, పుదుచ్చేరి ఉన్నాయి. ఐదు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలలో ఎన్నికలు లోక్‌సభతో బాటు మే చివరివారంలోనే జరుగుతాయి. కాగా అస్సాంలో జూన్ 6, 8 తేదీలలో, పంజాబ్‌లో జూన్ 22న పోలింగ్ జరుగుతుంది. నామినేషన్‌ల దాఖలుకుమధ్యాహ్నం మూడు గంటలతో గడువు ముగిసినందున అఖరి నిమిషంలో చాల పెద్దసంఖ్యలో నామినేషన్‌లు దాఖలయ్యాయి. నామినేషన్‌లు దాఖలైన మొదటి రోజులలో ఇండిపెండెంట్‌లు ఎక్కువగా నామినేషన్‌లు సమర్పించగా చివరి రెండు రోజులలో వివిధపార్టీలు తమ అభ్యర్థులను ఖరారు చేయటంతో రాజకీయ పార్టీల అభ్యర్థులు రద్దీ ఎక్కువయింది.

గత లోక్‌సభ ఎన్నికలలో 9925 మంది అభ్యర్థుల నామినేషన్‌లు దాఖలు చేశారు. ఈసారి శాసనసభ ఎన్నికలలో కూడా చాలా హెచ్చు సంఖ్యలో నామినేషన్‌లు దాఖలయ్యాయి. ఒక ఉత్తరప్రదేశ్‌లోనే 5000మంది ఉన్నట్లు ప్రాథమిక సమాచారం తెలియచేస్తున్నది.

నామినేషన్‌లు దాఖలుచేసిన వారిలో ప్రధానమంత్రి శ్రీ చంద్రశేఖర్, మాజీ ప్రధానులు శ్రీ వి.పి.సింగ్, శ్రీ రాజీవ్ గాంధీలున్నారు. వీరు ముగ్గురు కూడా ఉత్తరప్రదేశ్ నుంచి పోటీ చేస్తున్నారు. బలియా, ఫతేపూర్, అమేధి నియోజకవర్గాలలో తమ అదృష్టాన్ని వీరు పరీక్షించుకుంటున్నారు.

బి.జె.పి. నాయకులు శ్రీ ఎల్.కె. అద్వానీ, శ్రీ ఎ.బాజ్‌పాయి లు, న్యూఢిల్లీ, లక్నో సీట్ల నుండి పోటీ చేస్తున్నారు. కర్నాటక మాజీ ముఖ్యమంత్రులు శ్రీ రామకృష్ణహెగ్డే, శ్రీ గుండూరావులు ఈసారి లోక్‌సభకు జనతాదల్, కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు.

కాగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓమ్ ప్రకాష్ చౌతాలా, కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ.కె. నయనార్‌లు ఇప్పటికే నామినేషన్‌లు దాఖలు చేసి ప్రచారంలో నిమగ్నమై ఉన్నారు.

హర్యానాలో శ్రీ చౌతాలాతో బాటు మాజీ ముఖ్యమంత్రులు శ్రీ హుకుంసింగ్ (జనతాదల్-ఎస్) భజన్‌లాల్ (కాంగ్రెస్-ఐ) బన్సీలాల్ (హర్యానా వికాస్‌మంచ్), రావు బీరేంద్రసింగ్‌లు పోటీ చేస్తున్నారు. డి.ఎం.కె. నాయకులు కరుణానిధి, మద్రాసు హార్బర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుండగా, అన్నా డి.ఎం.కె. నాయకురాలు కుమారి జయలలిత కంగేయం బరూర్ నియోజకవర్గాలు రెండింటి నుంచి కూడా పోటీ చేస్తున్నారు.

లోక్‌సభ, అసెంబ్లీ సీట్లలో దేవీలాల్ నామినేషన్‌లు

చండీఘర్, ఏప్రిల్ 26 : పంజాబ్, హర్యానా, చండీఘర్‌లలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకుగాను దాదాపు 2500 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఉపప్రధాని శ్రీ దేవీలాల్, మాజీ ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్, శ్రీ ఆనంద్‌సింగ్ డాంగిలు గురువారం నామినేషన్లు వేసిన ప్రముఖుల్లో ఉన్నారు. రోహ్‌తక్ పార్లమెంటరీ స్థానానికి, గిరాయ్ అసెంబ్లీ సీటుకు శ్రీ దేవీలాల్ నామినేషన్ వేయగా, హర్యానా వికాస్‌మంచ్ అధ్యక్షుడు శ్రీ బన్సీలాల్ తోషం అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేషన్ వేశారు. మేహం అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ డాంగి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

హర్యానాలో ఇంతవరకు 10 లోక్‌సభ స్థానాలకు 200 మంది, 90 అసెంబ్లీ స్థానాలకు 1750 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. చండీఘర్‌లో 210 మంది 13 పార్లమెంటరీ సీట్లకు, 117 అసెంబ్లీ సీట్లకు 1250మంది నామినేషన్లు వేశారు. చండీఘర్ పార్లమెంటరీ స్థానానికి పౌర విమానయాన మంత్రి శ్రీ హర్‌మోహన్ ధావన్‌తో సహా 38 మంది నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ తరపున ఇంతవరకు ఎవరూ నామినేషన్ వేయలేదు.

రబిరే నామినేషన్

కటక్, ఏప్రిల్ 26 : లోక్‌సభ స్పీకర్ శ్రీ రబిరే ఒరిస్సాలోని కేంద్రపాలిత నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు శుక్రవారంనాడు నామినేషన్ దాఖలు చేశారు

చీలికలతో చిగురించిన ఆశలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 : ఒక్కసారి వెనక్కి చూస్తే స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి దేశాన్ని పాలించిన కాంగ్రెస్(ఐ) సుస్థిరత నినాదంతో, కాంగ్రెసేతర పక్షాలమధ్య ఓట్ల చీలికను ఆసరాగా చేసుకొని తిరిగి అధికార పీఠం దక్కించుకోగలమని ఆశిస్తున్నది. వైరి పక్షాల మధ్య ఐక్యత లేకపోవటం ఈసారి తమకు తనకు లాభిస్తుందనే దృఢమైన విశ్వాసం, నమ్మకంతో కాంగ్రెస్ నాయకులున్నారు. 1977, 1989 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినప్పుడు ఐక్య ప్రతిపక్షాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. 1989 ఎన్నికల్లో మొత్తం 525 స్థానాలకు గాను 195 స్థానాలు గెలుచుకొని ఏకైక పెద్ద పార్టీగా ఆవిర్భవించింది. గత ఎన్నికలతో పోల్చితే ఈసారి రాజకీయ ముఖచిత్రంలో చాలా చిత్రమైన మార్పులే జరిగాయి. నేషనల్ ఫ్రంట్ వెనుకబడిన తరగతులు, మైనారిటీలను ఆకట్టుకునేందుకు యత్నిస్తున్నది. కాగా అయోధ్యలో రామాలయ నిర్మాణం నినాదంతో హిందూత్వ వేదిక పైకి బలంగా భారతీయ జనతాపార్టీ ముందుకు వచ్చింది.

కేంద్రంలోని కాంగ్రెసేతర ప్రభుత్వాలు రెండు కూడా ఎక్కువకాలం అధికారంలో లేకుండానే కూలిపోయాయి, దీనితో కాంగ్రెస్(ఐ) ఆశలు చిగురించాయి. కాంగ్రెస్ నాయకులకు ఇది ఎంతో ఆత్మస్థయిర్యాన్నిచ్చింది. కేంద్రంలో కాంగ్రెస్ ఒక్కటే స్థిరమైన ప్రభుత్వాన్ని అందించగలదని గొప్పలు చెప్పుకునేందుకు ఈ ప్రభుత్వాల పతనాలు అవకాశం కల్పించాయి. మొదటిసారిగా మొరార్జీ దేశాయ్ నాయకత్వాన ఏర్పడిన కాంగ్రెసేతర ప్రభుత్వం 1979 మధ్యలోనే కూలిపోవడంతో మధ్యంతర ఎన్నికలు అవసరమయ్యాయి. కాగా బి.జె.పి. నాయకుడు శ్రీ ఎల్.కె. అద్వానీ రథయాత్రతో నేషనల్ ఫ్రంట్, బి.జె.పి., వామపక్షాలు దూరమయ్యాయి. బి.జె.పి. తోడ్పాటు ఉపసంహరించడంతో, వి.పి.సింగ్ ప్రభుత్వం కూలిపోయింది. తర్వాత ఫ్రంట్‌లో ప్రధాన పక్షంగా వున్న జనతాదల్‌లో మరో చీలిక వచ్చింది. చంద్రశేఖర్ నాయకత్వాన జనతాదల్ నుండి చీలిపోయిన గ్రూపు కాంగ్రెస్ (ఐ) తోడ్పాటుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే కాంగ్రెస్ - జనతాదల్ (ఎస్) పొత్తు ఎక్కువకాలం నిలవలేదు. ఫలితంగా పదవ సార్వత్రిక ఎన్నికలు అవసరమయ్యాయి.

బి.జె.పి. అధికారంలో వున్న రాజస్థాన్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలో ఈసారి కాంగ్రెస్ పరిస్థితి బాగా మెరుగవుతుందని భావిస్తున్నట్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ వి.ఎన్. గాడ్గిల్ ఆశిస్తున్నారు. గత ఎన్నికలలో ఈ రాష్ట్రాల నుండి గల 69 లోక్‌సభ స్థానాలకుగాను తొమ్మిది స్థానాలు మాత్రమే కాంగ్రెస్‌కు లభించాయి. ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో గల 139 సీట్లకుగాను 50 సీట్లను గెలుచుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వ అవకాశాలు బాగా మెరుగు కాగలవని కాంగ్రెస్ ఆశిస్తున్నది. గత ఎన్నికలలో ఈ రెండు రాష్ట్రాలలో 19 సీట్లు మాత్రమే లభించాయి.దక్షిణాది రాష్ట్రాలలో తమ ఆధిపత్యాన్ని నిలుపుకోగలమని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. గత ఎన్నికలలో 104 సీట్లు దక్షిణాది రాష్ట్రాల నుంచి లభించాయి. మహారాష్ట్రలో 48 సీట్లకుగాను 28 సీట్లు గతంలో లభించాయని, ఈసారి పరిస్థితి మరింత మెరుగుపడగలదని ఆశిస్తున్నారు.

యు. పి. నుంచి మరో 21 స్థానాలకు కాంగ్రెస్ (ఐ) జాబితా విడుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 : కాంగ్రెస్ (ఐ) నేడు విడుదల చేసిన ఉత్తరప్రదేశ్ నుంచి లోక్‌సభకు పోటీచేసే మిగిలిన 21 మంది అభ్యర్థుల జాబితాలో ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.డి. తివారి, మాజీ కేంద్రమంత్రులు, శ్రీ పాచ్. కె. శాస్త్రి, శ్రీ బ్రహ్మదత్త వున్నారు.

మాజీ కేంద్రమంత్రికూడా అయిన శ్రీ తివారి తన స్వంత నియోజకవర్గం నైనితాల్ నుంచి పోటీ చేస్తున్నారు. శ్రీ పాచ్. కె. శాస్త్రి పతేపూర్ నుంచి మళ్లీ మాజీ ప్రధాని శ్రీ వి. పి. సింగ్‌తో పోటీ చేస్తున్నారు. శ్రీ బ్రహ్మదత్త తెహ్రిగఢ్‌నాన్ సీటుకు, నృపర్గీయ కమలాపతి త్రిపాఠీ కుమారుడు శ్రీ లోకేపతి త్రిపాఠీ వారణాశి స్థానానికి పోటీ చేస్తున్నారు.

నాచారంకరెన్సీమాటేమిటి?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 26: తెలుగుదేశం నాయకుడు, నేషనల్ ఫ్రంట్ వైర్మన్ శ్రీ యన్.టి. రామారావు ఓటులోపాటు ప్రజలను కరెన్సీ నోటును ఇవ్వమని అడగడం హాస్యాస్పదంగా వుందని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావు శుక్రవారం ఇక్కడ గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు. ఏడేండ్ల ముఖ్యమంత్రిగా వుండి శ్రీ యన్.టి.ఆర్. ప్రజలను కరెన్సీ నోట్లు అడుగుతున్నారంటే నిజంగా ఆయన దగ్గర డబ్బు లేనట్లా, అయితే నాచారంలోని పాతకార్లలో మూలిగిన డబ్బు మూటలు ఏమైనట్లు అని శ్రీ హనుమంతరావు ప్రశ్నించారు.

తెలుగుదేశం కార్యకర్తలు నాచారం డబ్బు సంచులు చూశాక, నాచారం, గండిపేట, జూబిలీహిల్స్, అబిడ్స్‌లలో శ్రీ యన్.టి.ఆర్. దాచిన నిధులు తీస్తే ఎన్నికలలో ఉత్సాహంగా పనిచెద్దామనుకున్నారని ఇప్పుడు వారికి నిరాశ ఎదురయిందని పి.సి.సి. అధ్యక్షుడు అన్నారు. విశ్వామిత్ర చిత్రం విఫలం కావడంతో ఎన్.టి.ఆర్. ఇప్పుడు ప్రజలను ఓట్లు, కోట్లు అడుగుతున్నారని, అందువల్ల అన్నగారి పని గల్లంతు అయిందని తెలుగుదేశం కార్యకర్తలు అనుకుంటున్నారని శ్రీ హనుమంతరావు చెప్పారు.

"నాదగ్గర డబ్బు లేదు, బూడిద ఉన్నది" అని శ్రీ ఎన్.టి.ఆర్. చెబుతూ వచ్చిన మాటలను ప్రజలు విశ్వసించినారని, అయితే నాచారం పాతకార్లలో డబ్బు బయటపడిన తర్వాత ఎన్నగారు ఎన్నికలలో డబ్బు ఇస్తారని కార్యకర్తలు ఆశించారని శ్రీ హనుమంతరావు చెప్పారు. నోట్‌లు ఇవ్వమని అడగడంతో కార్యకర్తలలో నిరాశ పెరిగిందని ఈ ఎన్నికలతో అన్నగారి పనినున్న అని శ్రీ హనుమంతరావు చెప్పారు. ఏడేండ్ల పాలనలో ఎన్.టి.ఆర్. నిధులు ఎలా సంపాదించినది ప్రజలకు తెలుసునని, అయితే అధికారం కోల్పోవడంతో పాత డైలాగ్‌లు వల్లిస్తున్నారని శ్రీ హనుమంతరావు విమర్శించారు. ప్రజలు శ్రీ యన్.టి.ఆర్. అనుకున్నంత అమాయకులు కాదని, తెలుగుదేశం కార్యకర్తలకు అన్నగారి నిజస్వరూపం తెలిసిపోయిందని, ఈసారి తెలుగుదేశం అభ్యర్థులకు డిపాజిట్ భాగిలగలదని శ్రీ హనుమంతరావు అన్నారు.

ఒంగోలు, బాపట్లలలో పోటాపోటీగా నామినేషన్‌లు

ఒంగోలు, ఏప్రిల్ 26 (నవవార్త): లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్‌ల ఘట్టం ఆఖరిరోజున నేడు ఒంగోలు, బాపట్ల పార్లమెంటు స్థానాలకు పోటీచేసే వివిధ పార్టీల అభ్యర్థులు నేడు తమ నామినేషన్లు దాఖలు చేశారు.

ఒంగోలు లోక్‌సభ స్థానానికి తెలుగుదేశం అభ్యర్థిగా శ్రీ డేగా నరసింహారెడ్డి, బి.జె.పి. అభ్యర్థిగా శ్రీ బత్తెన నరసింహారావు, జనతాదల్ (ఎస్) అభ్యర్థిగా శ్రీ వసువులేటి మాలకొండయ్య నామినేషన్‌లు దాఖలు చేశారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి, శ్రీ మేకపాటి రాజమోహనరెడ్డి పేరుపేరుగా తమ తమ నామినేషన్‌లు దాఖలు చేశారు.

బాపట్ల లోక్‌సభ నియోజకవర్గం నుండి తెలుగుదేశం అభ్యర్థిగా శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ నలగల బెంజిమెన్, బి.జె.పి. అభ్యర్థిగా శ్రీ నానిన చంద్రశేఖర్, తమ నామినేషన్‌లు దాఖలు చేశారు.

కాంగ్రెస్, తెలుగుదేశం శ్రీ రాజ మహాన్‌రెడ్డిలకు చెందిన అభిమానులు పెద్ద ఎత్తున బాణాసంచాలు కాలుస్తూ వందలాది వాహనములతో వేలాది మంది కార్యకర్తలు నామినేషన్‌లు ముందు ఊరేగింపు నిర్వహించారు.

అన్ని పార్టీలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో పట్టణంలోకి రావడంతో బాపట్ల పట్టణం రహదారులన్నీ జనసమూహంతో కిటకిటలాడినవి.

కాంగ్రెసు పార్టీ అభ్యర్థి శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డికి మద్దతుగా జరిగిన ప్రదర్శనకు శాసనసభ్యులు శ్రీయుతులు ఇరిగినేని తిరపతినాయుడు, కలికి యానాదిరెడ్డి, మానిగుంట మహేంద్రరెడ్డి, గుండపనేని అచ్యుతమనోహర్, మాదల జానకిరాం, బచ్చల బాపయ్య, బండ్లమూడి సుబ్బరావు, మాదాసు గంగాధరం నాయకత్వం వహించారు.

అదే విధంగా తెలుగుదేశం పార్టి అభ్యర్థులకు మద్దతుగా జరిగిన కార్యక్రమాలకు జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ గుత్తా వెంకటసుబ్బయ్య శాసన సభ్యుడు కరణం బలరామకృష్ణమూర్తి, ఆర్.టి.సి. మాజీ వైర్మన్ శ్రీ ఆరేటి కోటయ్య, మాజీ శాసనసభ్యుడు శ్రీ దూళిపాళ్ల వీరయ్యచౌదరి, శ్రీ గొట్టిపాటి కొండపనాయుడు, శ్రీ కె. విజయరామిరెడ్డి, మారెళ్ళ వివేకానంద, వై.వి. సుబ్బయ్య నాయకత్వం వహించారు.

ఒంగోలు పార్లమెంటు స్థానానికి మొత్తం 39 నామినేషన్లు దాఖలయ్యాయి.

బాపట్ల పార్లమెంటు స్థానానికి 40మంది నామినేషన్లు దాఖలు చేశారు.

ఖమ్మం సీటుకి 29 నామినేషన్లు

ఖమ్మం, ఏప్రిల్ 26 (నవవార్త): ఖమ్మం లోక్‌సభ స్థానానికి మాజీ హోంశాఖ కార్యదర్శి శ్రీ పి. జి. రంగయ్యనాయుడు, రాష్ట్ర టూరిజం అభివృద్ధి బోర్డు వైర్మన్ శ్రీ బి. సుధాకరరెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ గూడూరు సత్యనారాయణలు కాంగ్రెస్ (ఐ) అభ్యర్థులుగా నామినేషన్‌లు దాఖలు చేశారు.

నేడు 13 నామినేషన్‌లు దాఖలు కావడంతో మొత్తం నామినేషన్‌ల సంఖ్య 29కి పెరిగింది.

శ్రీ పి.వి. రంగయ్య నాయుడు పేరును జిల్లా మంత్రి శ్రీ జలగం ప్రసాద్‌రావు ప్రతిపాదించారు.

భద్రాచలం నియోజకవర్గంలో నేడు 9 నామినేషన్‌లు దాఖలైనాయి. దానితో మొత్తం నామినేషన్‌ల సంఖ్య 17కు పెరిగింది.

ఖమ్మం నియోజకవర్గంలో నామినేషన్‌లు దాఖలు చేసినవారిలో బి.జె.పి. అభ్యర్థి శ్రీ సయ్యద్ ఖాద్‌రాజీ, కాంగ్రెస్ ఎస్.సి.సిల్ నాయకుడు శ్రీ డి.జె. కోటయ్య, బి.జె.పి. డమ్మీ అభ్యర్థిగా శ్రీ వి. దుర్గాప్రసాద్, లేబర్ పార్టీ తరపున శ్రీ బానాతు సీతయ్య, శ్రీ చిర్రా వెంకటేశ్వర్లు, ఆవుల రామారావు, నాగిసెట్టి రామారావు, కిలారు మన్మధరావులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్‌లు దాఖలు చేశారు. భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీమతి కె. కమలకుమారి, కాంగ్రెసు డమ్మీ అభ్యర్థిగా శ్రీ వినోద్‌రావు, బి.జె.పి. అభ్యర్థిగా శ్రీ గొర్లె ధనుంజయరాజు, బి.జె.పి. డమ్మీ అభ్యర్థిగా కురసం లక్ష్మి, శ్రీ బి. కొండబాబు, శ్రీమతి ధూప్సీలు (కాంగ్రెస్) , మాగా వెంకటగురుమూర్తి కురసం అచ్చయ్యలు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్‌లు దాఖలు చేశారు.

ఏలూరులో మరో నలుగురునామినేషన్లు

ఏలూరు, ఏప్రిల్ 26 : ఏలూరు లోక్‌సభ స్థానానికి 25వ తేదీ నలుగురు ఇండిపెండెంట్లు నామినేషన్లు దాఖలు చేశారు.

గూడూరి సర్వేశ్వరరావు, సుంకవల్లి బ్రహ్మానందం, కోడూరి శ్రీరాములు, అంగజాల సత్యనారాయణ, (టైగర్ బుజ్జి) నామినేషన్లు వేశారు.

పంజాబ్ గవర్నర్ కార్యదర్శి కాల్చివేత

చండీఘర్, ఏప్రిల్ 26 : పంజాబ్ గవర్నర్ ప్రైవేటు సెక్రటరి శ్రీ రత్తన్‌లాల్ శర్మని, మరో అధికారిని తీవ్రవాదులు నేడు ఇక్కడ కాల్చి చంపారు.

ఇంటి నుంచి కారులో బయలుదేరిన శ్రీ రత్తన్‌లాల్‌శర్మ, ఆయన సహోద్యోగిపై రెండు కాల్లలో వచ్చిన తీవ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. శ్రీ శర్మ అక్కడికక్కడ మరణించగా ఆయన సహచరుడు ఆస్పత్రిలో మరణించాడు.

రాజభవన్ కారు డ్రైవరు మటుకు గాయపడకుండా తప్పించుకున్నాడు.

కాట్రగడ్డ హత్యలో ఒంగోలు హంతకులు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, ఏప్రిల్ 26 : డబ్బుకోసం హత్యలు చేసే ఒంగోలుకు చెందిన ముగురాలోను ఎనిమిదిమందిని శుక్రవారం నాడు విజయవాడ పోలీసులు అరెస్టుచేసారు. 'జనచైతన్యవేదిక' కన్వీనర్ శ్రీ కాట్రగడ్డ వెంకటనారాయణపై మార్చి 26న రాత్రి 8-30 గంటలకు బాంబులతో దాడిచేసారు. ఆయన 30న మృతి చెందారు. ఆ కేసు దర్యాప్తులో ఆరు హత్యలు చేసిన కిరాయి హంతకులను అరెస్టు చేసామని నగరపోలీసు కమీషనర్ శ్రీ ఆర్.పి. సింగ్ పత్రికలవారికి తెలిపారు.

1989 అక్టోబరులో ఒంగోలు బస్టాండులో కాంగ్రెస్ కార్యకర్త దండే శ్రీనివాసరావును, 1990 ఏప్రిల్‌లో నంతనూతనపాడులో తెలుగుదేశం కార్యకర్త డాక్టర్ సింగయ్యను, గుంటూరులో 1990 జూన్‌లో రేషన్‌షాపు డీలరు వెలగపూడి కోటేశ్వరరావును, నెల్లూరులో యడవల్లి మోహన్‌ను, కావలిలో 1990 అక్టోబరులో బి.జె.పి. సానుభూతిపరుడు, విశ్వోదయ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అయిన శ్రీ ఎన్.ఆర్. కుమారస్వామిని నేడు అరెస్టు చేసిన వారే హత్యచేసారన్నారు.

విజయవాడలోని గుణదలకు చెందిన కంచర్ల రామారావు (28) గత ఏడు సంవత్సరాలుగా ఒంగోలులో ఉంటున్నాడు. ఇతనితోపాటు ఒంగోలుకు చెందిన జల్లిపల్లి శ్రీనివాసరావు (21), అంకశాల రంగనాయకులు (25), గంటా శ్రీనివాసరావు (25), కావలికి చెందిన గుబ్బాకుల వెంకటేశ్వరరావు (18), గోసాల డేవిడ్ (19), విజయవాడకు చెందిన మర్రి శ్యామ్ (23), కొమ్మనబోయిన కాంతారావు (22)లను శుక్రవారం అరెస్టు చేసామన్నారు.

నెల్లూరు, గుంటూరు, ఒంగోలు, హైదరాబాదు, కావలి, విజయవాడ ప్రాంతాల్లో వీరు హత్యలు చేసారని ఆయన చెప్పారు.

నెల్లూరులో 34 నామినేషన్లు

నెల్లూరు, ఏప్రిల్ 26 (నవవార్త): నెల్లూరు పార్లమెంటు రిజర్వుడ్ నియోజకవర్గం నుండి నామినేషన్ల ఘట్టం చివరి రోజు శుక్రవారం నాటికి అభ్యర్థులు వేసిన నామినేషన్లు మొత్తం 34కు చేరాయి.

కాంగ్రెస్ అభ్యర్థి కుమారి కుడుముల పద్మశ్రీ తన నామినేషన్ శుక్రవారం దాఖలు చేసారు. వందలాదిమంది ఇందిరాకాంగ్రెస్ కార్యకర్తలు ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలుగుదేశం అభ్యర్థిగా డాక్టర్ శ్రీమతి నాగభూషణమ్మ కూడా తమ నామినేషన్ శుక్రవారం దాఖలు చేశారు.

అలానే బి.జె.పి. అభ్యర్థి శ్రీ గడ్డం లక్ష్మీనారాయణ (అజయ్‌కుమార్) కూడా శుక్రవారం నామినేషన్ దాఖలు చేసారు. ఈ సందర్భంగా దాదాపు నేయి మంది బి.జె.పి. కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. మరో 17 మంది ఇండిపెండెంట్లుగా తమ నామినేషన్లు దాఖలు చేసారు.

ఎన్.జి.ఓలఆందోళనవిరమణ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, ఏప్రిల్ 26 : ముఖ్యమంత్రితో జరిగిన చర్చల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయుల సంయుక్త కార్యాచరణ సమితి తన ఆందోళనా కార్యక్రమాలన్నింటినీ ఉపసంహరించుకుంది. మే 3 అర్ధరాత్రి నుండి తలపెట్టదల్చిన నిరవధిక సమ్మెను కూడా ఉపసంహరించుకుంది. శుక్రవారం సమితి ప్రతినిధులు ఈ విషయం ప్రకటించారు.

వచ్చే నెల 5 నాటికల్లా వేతన సవరణల కమీషన్‌ను నియమించాలని, ఆ కమీషన్ ఒక యేడాదిలో తన నివేదికను ఇవ్వాలని చర్చలలో నిర్ణయించారు. అలాగే ఇంట నగరాలలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కోసం రంగారెడ్డి జిల్లాలోని మానికొండ గ్రామంలో 427 ఎకరాల స్థలాన్ని కేటాయించడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఇందుకుగాను ఒక కమిటీని ఏర్పాటు చేసి, అందులో ఉద్యోగ సంఘ ప్రతినిధులను కూడా చేర్చేందుకు ఒప్పందం కుదిరింది. అలాగే వివిధ జిల్లాలలోని ప్రభుత్వ ఉద్యోగుల కోసం కూడా తగిన స్థలాన్ని సేకరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. జిల్లా, తాలూకా హెడ్ క్వార్టర్లలో ఎన్.జి.ఓ. హోమ్‌ల నిర్మాణానికి 5 సెంట్లకు తక్కువ కాకుండా భూమిని కేటాయించేందుకు కూడా ప్రభుత్వం అంగీకరించింది. స్పెషల్ అలవెన్స్‌ల విషయంలో ఉన్నతాధికారి సంఘం సమర్పించిన వివేదికపై కాబినెట్ సబ్-కమిటీ చేసిన సిఫారసులను ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఉద్యోగులకు వైద్య సౌకర్యాల నిమిత్తం బిల్స్, ఇతర గుర్తింపు పొందిన ప్రయివేట్ ఆస్పత్రులో వైద్యం చేయిం

(మిగతా2వ పేజీలో)

అభ్యర్థులకుహితోపదేశాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 : లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు మరొక అభ్యర్థిని పోటీ చేయనీయకుండా ఉండేందుకు కాని చేయించేందుకు కాని బహుమానాలు ఇవ్వడం కాని, వాగ్దానాలు చేయడం కాని చేయకూడదని ఎన్నికల సంఘం అభ్యర్థులకు సూచించింది.

అభ్యర్థుల్లో రుణపడ్డామనే భావనను కలిగించి వారిని పోటీ నుంచి ఉపసంహరించుకునేట్లు కాని, ఓటు వేయకుండా ఉండేట్లు కాని చేయకూడదని ఎన్నికల సంఘం తెలిసింది.

ఋణగ్రస్తులం అనే భావన వ్యక్తులకు కలిగించి వారిని ఓట్లు వేసేటట్లు కాని వేయకుండా ఉండేట్లు కాని చేయకూడదని ఎన్నికల సంఘం తెలిపింది.

ప్రజల ఓటు హక్కును ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆటంకపర్చడానికి అభ్యర్థులు తోడ్పడకూడదు.

ఒక అభ్యర్థి వ్యక్తిగత నడవడిక గురించి తప్పుడు ప్రకటనలు చేయకూడదని ఎన్నికల సంఘం అభ్యర్థులకు తెలిపింది.

అభ్యర్థులను కాని, ఓటర్లను కాని మరే ఇతర వ్యక్తిని కాని సాంఘిక బహిష్కరణ ద్వారా కాని కులం నుండి వెలివెయ్యడం ద్వారా కాని అభ్యర్థులు బెదిరింపులకు పాల్పడకూడదని ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి.

రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు క్రింద పేర్కొన్న విషయాలను పాటించాలి.

-తమ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాను కొనుగోలు చేసి వాటిని తనిఖీ చేయాలి.

-ఎన్నికల్లో పోటీ చేయాలనే నిర్ణయం తీసుకునే ముందు ఓటర్ల జాబితాలో తమ పేరు, ఇతర వివరాలను తనిఖీ చేయాలి.

- ఎన్నికల్లో పోటీ చేయడానికి తనకు అర్హతుందా లేదా అనేది పరిశీలించాలి.

- నామినేషన్ పత్రాలను పరిశీలించాలి.

- నామినేషన్ పత్రాలను వ్యక్తిగతంగా కాని ప్రతిపాదకుని ద్వారా కాని పంపించాలి.

- నామినేషన్ పత్రాలకు సంబంధించిన రిసీటు పొందాలి.

- నామినేషన్ పత్రాల పరిశీలన ప్పుడు వ్యక్తిగతంగా హాజరవ్వాలి.

- నామినేషన్‌ను స్వీకరిస్తే అర్హుల జాబితాలో తమ పేరు ఉంది లేనిది తెలుసుకోవాలి.

- ఆ జాబితాలో తమ పేరు సరిగా వుందా లేదా అనేది పరిశీలించాలి.

- అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోకపోతే పోటీ చేసే అభ్యర్థుల జాబితాలో తమ పేరు,

సుస్థిరత్వం నేతిబీరలో నెయ్యి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 26 : 40 ఏళ్ళ కాంగ్రెస్ పాలనలో 90 సార్లు రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టిన కాంగ్రెస్‌పార్టీ సుస్థిర ప్రభుత్వాన్ని కేంద్రంలో కల్పిస్తానని ప్రగల్భాలు పలకడం విచిత్రంగా వుందని తెలుగుదేశం పార్టీకి చెందిన ముగ్గురు నాయకులు అన్నారు.

రంగోజు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ మీర్ అలీఖాన్ - ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ మాధవరెడ్డి తెలుగు నాడు స్టేట్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఇ. పెద్దిరెడ్డి ప్రభృతులు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఒక వైపు దేశంలో అస్థిరతను సృష్టిస్తూ మరో వైపు సుస్థిర నినాదం ఇవ్వడం కాంగ్రెస్‌కే పుట్టుకతో వచ్చిన జాడ్యమని అన్నారు. తల్లి హత్యానంతరం సానుభూతి గాలిలో అధికారానికి వచ్చిన శ్రీ రాజీవ్‌గాంధీ 1984 అక్టోబర్ 31వ తేదీ నుంచి 1989 డిసెంబర్ 2వ తేదీ వరకు కేంద్ర మంత్రివర్గాన్ని 36 సార్లు మార్చారని, 6 సార్లు సమూలంగా మార్చి 95 మంది మంత్రులను నాలుగు స్తంభాలాట ఆడించి అస్థిరత్వాన్ని కల్పించారని వారు అన్నారు.

పదకొండు మాసాల పదవీ వియోగాన్ని భరించలేక శ్రీ రాజీవ్‌గాంధీ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి, ఎదవికోసం పాతికేండ్లుగా పరితపిస్తున్న చంద్రశేఖర్‌ను ప్రలోభపెట్టి మద్దతు ఇచ్చి ఢిల్లీ గద్దెపై కీలుబొమ్మ ప్రభుత్వాన్ని నెలకొల్పి, దాన్నికూడా సహించలేక ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్ళు తన నివాసంవద్ద తచ్చాడుతున్నారన్న అల్పమిషతో ఆ ప్రభుత్వాన్ని కూడా 117 రోజులకే మార్చి అస్థిరతను సృష్టించారని, ఇప్పుడు తాను గద్దె ఎక్కితేనే సుస్థిర ప్రభుత్వం ఏర్పడుతుందని, లేకుంటే అస్థిరత్వమేనని నినాదాలివ్వడం ఆశ్చర్యంగా వున్నదని వారన్నారు.

కాంగ్రెస్ (ఐ)తో సహా కొన్ని పార్టీలకు ప్రజలముందుకు వెళ్లడానికి ముఖం చెల్లడంలేదని అందుకే ఎన్నికలను రానివ్వకుండా చేయాలని లేదా కనీసం వాయిదా వేయాలని విఫలయత్నం చేశారని, విధి లేని పరిస్థితిలో ఎన్నికలకు అంగీకరించినా ప్రజలకు తాము అందించగల కార్యక్రమాలేవీ లేనందున రాజకీయ సుస్థిరత్వం అనే శుష్కనినాదాన్ని భుజాన వేసుకొని ఊరేగుతున్నారని వారు అన్నారు.

నలభై ఏళ్ళ పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యసంస్థ లన్నింటినీ నిర్వీర్యం చేసిందని ప్రజాస్వామ్య హక్కులను కాలరాసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ వాగ్దానం చేస్తున్న సుస్థిరత్వం నెహ్రూ కుటుంబ పాలనను సుస్థిరత్వం చేసుకుంటూ ఇతరులను అస్థిరత్వానికి గురిచేయడానికి ఇటువంటి నినాదాలు ఇస్తున్నారని తెలుగుదేశంనాయకులు అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఏడాది కాలంలో ముఖ్యమంత్రులను మార్చిన ఘనత శ్రీ రాజీవ్‌గాంధీకే దక్కిందన్నారు.

నేషనల్ ఫ్రంట్ మళ్లీ ఎక్కడ అధికారంలోకి వస్తుందోనన్న భయంతో శ్రీ రాజీవ్‌గాంధీ సుస్థిరత మాటలు చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనని, కాంగ్రెస్‌పార్టీ దేశానికి రాష్ట్రానికి ఎంత మాత్రం సుస్థిర ప్రభుత్వాన్ని ఇవ్వలేదని వారన్నారు.

కాంగ్రెస్‌పార్టీ సుస్థిరత్వం నినాదాన్ని ప్రజలకు తెలియ చెప్పడానికి తమ పార్టీ 10 లక్షల కరపత్రాలను పంపిణీ చేస్తుందని వారు చెప్పారు.

గుజరాత్ నగరాలలో అల్లర్లు, కర్ఫ్యూ

అహ్మదాబాద్, ఏప్రిల్ 26 : సూరత్, అంక్లేశ్వర్, బరోడా నగరాలలో చెదురుమదురుగా హింసాయుత ఘటనలు జరుగుతూనే వున్నాయని, బరోడాలో విధించిన నిరవధిక కర్ఫ్యూ కొనసాగుతూనే ఉన్నదని అధికార వర్గాలు తెలిపాయి.

సూరత్, అంక్లేశ్వర్‌లలో మాత్రం కర్ఫ్యూను సడలింప చేశారు. సూరత్‌లో మూకలు మూడు బస్సుల అద్దాలను పగలగొట్టారు.

సైకియా ఎన్నికలలో పోటీ చేయరు

కొహిమా, ఏప్రిల్ 26: తాను ఎన్నికలలో పోటీ చేయదలచడంలేదని అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ హితేశ్వర సైకియా గురువారం ప్రకటించారు.

అత్యంత ప్రతిష్టాత్మక నజారా అసెంబ్లీ స్థానానికి తన భార్య శ్రీమతి పద్మప్రభ సైకియాని పార్టీ అభ్యర్థిగా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

ఢిల్లీ గద్దెపై బి.జె.పి.

రాయపూర్, ఏప్రిల్ 26: : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బి.జె.పి. స్వల్ప మెజారిటీ సాధించి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందని బి.జె.పి. నాయకుడు శ్రీ ఎల్.కె. అద్వాని

- అద్వానీ

అన్నారు.

మధ్యప్రదేశ్‌లోనివత్తీస్‌గర్ ప్రాంతంలో గత రాత్రి నుండి అనేక బహిరంగసభలలో శ్రీ అద్వానీ ప్రసంగిస్తూ కేంద్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. బిలాస్‌పూర్, రాజనందగ్రామ్, భిలాయ్, రాయ్‌పూర్‌లలో శ్రీ అద్వానీ ప్రసంగించారు. అయితే అంబికాపూర్, రాయిగర్, జష్‌పూర్‌లలో ప్రసంగించలేకపోయారు. శ్రీ అద్వానీ ప్రయాణిస్తున్న చార్టర్డ్ విమానం పైలట్ చీటికిమాటికి విమానాని అపడానికి నిరాకరించారు.

వచ్చేనెలలో జరుగనున్న ఎన్నికలు బి.జె.పి.కి, ఇతర రాజకీయ పార్టీలకు మధ్య పోరాటం జరుగుతుందనీ, ఈ స్థితి బి.జె.పి. విజయావకాశాలకు తోడ్పడుతుందని శ్రీ అద్వానీ పేర్కొన్నారు.

కాంగ్రెస్ (ఐ), ఇతర రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న కుహనా లౌకిక వాదాన్ని ఈ ఎన్నికల్లో బి.జె.పి. సవాలు చేస్తోందన్నారు.

ముస్లిం ఓట్లపై దృష్టితో సద్దాం హుస్సేన్ అనుచరుల హత్యలవల్ల సానుభూతి తెలిపేందుకు హోలీపండుగ జరుపుకోవద్దని కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ ప్రజలకు విజ్ఞప్తి చేశారని శ్రీ అద్వానీ విమర్శించారు. కాశ్మీర్‌లో వేలాది హిందువుల హత్య జరిగినా ఎవరూ ఒక్క సానుభూతి మాట పలకలేదన్నారు.

రాయ్‌పూర్ సభలో కొంతమంది శ్రోతలు బాబ్రీమసీదును కూల్చేస్తాం అంటూ నినాదాలు చేశారు. అయితే శ్రీ అద్వానీ వారిని వారిస్తూ 'హిందూవులు నిర్మాతలేగానీ విధ్వంసకులు కారు' అని పేర్కొన్నారు.

అయోధ్యలోరామమందిరాన్నివిధ్వంసం చేసిన బాబరు దుష్కృత్యానికి భారత దేశంలోని ముస్లింలు బాధ్యులు కారని ఆయన అన్నారు.

అమేఠి నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టి 'సారథి' శ్రీ రాజీవ్‌గాంధీ బుధవారం నాడు సుల్తాన్‌పూర్‌లో తన నామినేషన్ వేస్తున్నప్పటి చిత్రం.

భారతీయ చిత్రానికి పలువురి ప్రశంసలు

బెర్లిన్, ఏప్రిల్ 26 : బెర్లిన్‌లో జరుగుతున్న 41వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో గౌతంఘోష్ దర్శకత్వం వహించిన భారతీయ చలన చిత్రం 'వాసోబిపో' (కోకిలపాట) పలువురు సినీ ప్రముఖులు, చిత్ర విమర్శకులు, చిత్రకళ ప్రశంసలు అందుకుంది. బెర్లిన్ సమీపంలోవున్న బాబెల్స్‌బర్గ్‌లోని డెఫా స్టూడియోస్ ఫిల్మ్ అకాడమీలో గ్రాడ్యుయేషన్ చేసిన బోరాకు ఇది తొలిచిత్రం. ప్రకృతిని రమణీయంగా, కవితాత్మకంగా చిత్రీకరించడంతోపాటు ఒక గ్రామ సమస్యలను, సాంఘిక వ్యవస్థను సవివరంగా చూపిందని జర్మనీ వార్తాసంస్థ ఎ.ఎన్.పి. 'వాసోబిపో'ను ప్రశంసించింది. ఈ సంవత్సరం చిత్రోత్సవంలో ఎంట్రీ లభించిన భారతీయ చిత్రం ఇదొక్కటే. ఈ చిత్రాన్ని అర్ట్ ఫిలింలు, న్యూవేవ్ చిత్రాల విభాగమైన యంగ్ సినిమా అంతర్జాతీయ ఫోరంలో ప్రదర్శించారు. అస్సాం నుండి వచ్చిన ఈ చిత్రానికి స్థానం కల్పించడానికి నిర్వాహకులు ఆనందంగా అంగీకరించారని ఫోరం డైరెక్టర్ ఉల్‌రిచ్ గ్రిగోర్ తెలిపారు. బెర్లిన్ ప్రముఖ దినపత్రిక 'డేర్ టాజెస్ పిజెల్' గౌతం బోరాను ప్రశంసిస్తూ అదునిక నాగరికతకు దూరంగా ఉన్న కర్బి కమ్యూనిటీ సమస్యలను అద్భుతంగా చిత్రీకరించారని పేర్కొంది. బెర్లిన్ వీక్షకుల నుండి లభించిన అదరణకు తాను ముగ్ధుడనయ్యానని బోరో చెప్పారు.

పోటీ చెయ్యని బలరాజ్ మధోక్

లక్నో, ఏప్రిల్ 26 : రానున్న ఎన్నికలలో తాను పోటీ చేయనని జనసంఘ్ అధ్యక్షులు శ్రీ బలరాజ్ మధోక్ శుక్రవారంనాడిక్కడ చెప్పారు. బి.జె.పి., శివసేన అభ్యర్థుల కొరకు ప్రచారం చేయగలనని తెలిపారు.

ఐదు లోక్‌సభ స్థానాలకు సంబంధించి బి.జె.పి. పొత్తును కోరానని పాత్రికేయులతో మాట్లాడుతూ తెలియజేశారు. ఈ ఐదు స్థానాలనుంచి తమపార్టీ పోటీచేస్తున్నదన్నారు. 40 శాసన సభ స్థానాలకుకూడ తమపార్టీ పోటీ చేస్తుందని, దీనిపైన కూడ బి.జె.పి. పొత్తుకొరకు చర్చలు సాగుతున్నాయని చెప్పారు. ఈసారి బహుముఖ పోటీలు జరుగుతున్నప్పటికి పోటీ ప్రధానంగా కాంగ్రెస్(ఐ) - బి.జె.పి.ల మధ్యే ఉంటుందని చెప్పారు.

పంజాబ్ ఎన్నికలకు గట్టి భద్రతా ఏర్పాట్లు

అమృతసర్, ఏప్రిల్ 26: :పంజాబ్‌లో జూన్ నెలలో ఎన్నికలు జరుగనున్నట్లు ప్రకటన వెలువడటంతో ప్రజలలో ఆత్మవిశ్వాసం పునరుద్ధరింపబడిందని రాష్ట్ర గవర్నర్ రిటైర్డ్ జనరల్ ఒ.పి. మల్హోత్రా పేర్కొన్నారు.

ఎన్నికల నిర్వహణకు భద్రతాదళాలను దేశంలో తగినంత సంఖ్యలో నియమించడం జరుగుతుందని,దేశంలో మిగిలిన ప్రాంతాలలో ఎన్నికలు పూర్తయిన తరువాత భద్రతాదళాలు వచ్చే నెల 27 లేదా 28 తేదీలలో రాష్ట్రానికి రావడం ప్రారంభించగలవని ఆయన తెలిపారు. ఈలోగా ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న భద్రతాదళాల సహాయంతో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ప్రభుత్వం తగిన భద్రతా ఏర్పాట్లు చేయగలదని ఆయన పేర్కొన్నారు. స్వర్ణదేవాలయం పరిసర ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పైవిధంగా పేర్కొన్నారు.

పంజాబ్‌లో పరిస్థితి క్రమంగా మెరుగుపడుతోందని, ఇటీవల జరిగిన పోలీసు చర్యలలో కొంతమంది ప్రముఖ ఉగ్రవాదులు మృతిచెందారని ఆయన తెలిపారు. అభ్యర్థులు స్వీయభద్రతా ఏర్పాట్లు చేసుకుంటే ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం ఉండబోదని వాస్తవానికి ఇది ప్రభుత్వభారాన్ని కొంతవరకు తగ్గించగలదని ఆయన అన్నారు. అభ్యర్థులందరికీ భద్రతా ఏర్పాట్లు చేయడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన అన్నారు.

ప్రజలలో విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం తీసుకొంటున్న కొత్త చర్యల గురించి ఆయన ప్రస్తావిస్తూ నిర్బంధంలో ఉన్న యువకులపై ఉన్న కేసులను పరిశీలిస్తున్నామని గ్రామ పెద్దలతో చర్చలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

సి.పి.ఎం. ఖండన

పంజాబ్‌లోనామపక్షేతరులతో తమ పార్టీ ఎటువంటి ఎన్నికల పొత్తు కుదుర్చుకోలేదని సి.పి.ఎం. పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ హరికిషన్‌సింగ్ సూర్జిత్ ప్రకటించారు. వాస్తవానికి తమ పార్టీ నాలుగు పార్లమెంటరీ స్థానాలకు, 25 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయగలదని ఆయన తెలిపారు.

తమ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగలరని అయితే దేశంలోని మిగిలిన ప్రాంతాలలో ఎన్నికలు పూర్తయిన పిమ్మట రాష్ట్రంలో మరింత ఎక్కువ భద్రతా ఏర్పాట్లు చేసిన తరువాత ప్రచారం ప్రారంభించగలరని ఆయన తెలిపారు.

బి.జె.పి., కాంగ్రెస్ (ఐ), వామపక్షాల మధ్య సీట్ల సర్దుబాటు గురించి వచ్చిన వార్తల గురించి ఆయన ప్రస్తావిస్తూ ఈ విషయమై ఇంతవరకు ఎటువంటి సూత్రబద్ధమైన చర్చలు జరుగలేదని ఆయన అన్నారు. దేశ సమైక్యతకు సవాలుగా నిలిచిన ఏ పార్టీతోనూ, ఏ వర్గంతోనూ తమ పార్టీ ఎన్నికల పొత్తు పెట్టుకోబోదని ఆయన స్పష్టం చేశారు.

దేశ సమైక్యత గురించి శ్రీ బాదల్ అభిప్రాయాలు ఇంకా అస్పష్టంగా ఉన్నాయని, స్వయం నిర్ణయ హక్కు కోసం తమ పార్టీ పోరాడగలదని ఆయన పేర్కొన్నారని శ్రీ హరికిషన్ సింగ్ సూర్జిత్ అన్నారు.

పార్శిల్ లారీ చోరీకి విఫలయత్నం

పొన్నూరు, ఏప్రిల్ 26: (నవవార్త) : స్థానిక ట్రాఫిక్ ఐలాండ్ సమీపంలో మరమ్మత్తుల నిమిత్తం ఆపివున్న పార్శిల్ లారీని ఒక అగంతకుడు దొంగలించబోవాలికి ప్రయత్నించి దొరికిపోయిన సంఘటన వెలుగులోకి వచ్చింది.

పోలీసుల కథనం ప్రకారం ట్రూఫర్ ఐలాండ్ సమీపంలో బుధవారంరాత్రి 12 గంటల సమయంలో పార్శిల్ లారీ డ్రైవర్ సామానుల కొరకు లారీని ఆపాడు. అదను చూచుకుని కంకిపాడు మండల మంతెన గ్రామానికి చెందిన రాజమహేంద్రవరపు రాజేంద్రబాబు అనే యువకుడు ఎ.ఎ.కె. 617 నెంబర్ గల పార్శిల్ లారీని తీసుకువెళుతుండగా లారీ డ్రైవర్ శ్రీ నరసయ్య టాక్సీస్టాండ్‌వద్ద పెద్దగా కేకలు వేశాడు. టాక్సీ స్టాండ్‌లోవున్న ముగ్గురు టాక్సీ డ్రైవర్లు కేకలు విని వెంటనే పార్శిల్ లారీ వెంటబడ్డారు. లారీ గుంటూరు వైపు దూసుకుపోతుండగా జి.బి.సి. రోడ్డులో శ్రీ రంగాపురం కాలువ సమీపంలో ఎ.బి.జి. 1875 అనే టాక్సీని డీ కొన్నాడు.

లారీ టాక్సీని డీకొనడంతో టాక్సీ ప్రక్కనేవున్న స్థంభాన్ని గుద్దుకొన్నది. ఈ సంఘటనలో టాక్సీ డ్రైవర్ శ్రీ షేక్ బాబా బాజీరుద్దీన్ స్వల్పంగా గాయపడ్డాడు. టాక్సీని డీకొన్న లారీని ఆ అగంతకుడు ఆపకుండా వెళ్లిపోయాడు.

అయితే లారీని వెంటాడుతున్న టాక్సీ డ్రైవర్లు వెంటనే ఈ విషయాన్ని పొన్నూరు రూరల్ పోలీసు స్టేషన్‌కు సమాచారాన్ని అందించారు. వెంటనే పోలీసు కానిస్టేబుల్ శ్రీ కె.వి.వి. సత్యనారాయణ వైర్‌లెస్ సెట్‌లో ఈ విషయాన్ని చేబ్రోలు పోలీసుస్టేషన్‌కు తెలియజేశాడు. చేబ్రోలు ఎస్.ఐ. శ్రీ యం. నాగేశ్వరరావు తన సిబ్బందిని తీసుకుని జి.బి.సి. రోడ్డుపై నిఘా వేశారు.

జి.బి.సి. రోడ్డుపై వేగంగా వస్తున్న పార్శిల్ లారీని పోలీసులు గుర్తించి చాకచక్యంగా లారీని అవుజేసి లారీని స్వాధీనం చేసుకున్నారు.

లారీని దొంగిలించబోయిన రాజేంద్రబాబును పోలీసులు అరెస్టుచేసి గురువారంనాడు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచారు. రాజేంద్రబాబుకు వెలనేరాలలో సంబంధం వుందని, ఇటీవలనే జైలు నుండి విడుదలై వచ్చాడని పోలీసులు తెలిపారు.

బాపట్ల బి.జె.పి. అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

పొన్నూరు, ఏప్రిల్ 26: (నవవార్త) ; బాపట్ల పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న బి.జె.పి. అభ్యర్థి విజయానికి కార్యకర్తలంతా కలసి కట్టుగా కృషి చేయాలని బి.జె.పి. నాయకులు శ్రీ నన్నపనేని గంగాధరరావు బుధవారం నాడు జరిగిన కార్యకర్తల సమావేశంలో కోరారు.

గతంలో బి.జె.పి. పార్టీ తెలుగుదేశంతో పొత్తు పెట్టుకోవడంవలన బి.జె.పి. కార్యకర్తలు ముందుకు రాలేకపోయారని, కాంగ్రెస్‌కు ఓటు వేయడమంటే రాజీవ్‌గాంధీకి వేయడమేనని, అలాగే తెలుగుదేశంకు ఓటు వేయడమంటే శ్రీ ఎన్. టి.ఆర్.కు వేసినట్లు అని ఆయన చెప్పారు. అయితే బి.జె.పి.కి ఓటు వేయటం భారతదేశానికి ఓటువేసినట్లేనని ఓటర్లకు చెప్పాలని ఆయన కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్, తెలుగుదేశం పాలనవల్ల ప్రజలు విసుగుచెంది వున్నారని, కాబట్టి బి.జె.పి. కార్యకర్తలంతా కలసి పనిచేసి బి.జె.పి. అభ్యర్థి విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు.

విదీష నుండి కూడా వాజ్‌పాయ్ పోటీ

భోపాల్, ఏప్రిల్ 26 : తమ సీనియర్ నాయకుడు శ్రీ అతల్ బిహారి వాజ్‌పాయ్‌ను రాష్ట్రంలోని విదీష నియోజక వర్గంలో నిలబెట్టాలని మధ్య ప్రదేశ్ రాష్ట్ర అధికార పార్టి బి.జె.పి. ఆశ్చర్యకరమైన నిర్ణయం తీసుకుంది. గురువారం లోక్ సీటుకు నామినేషన్ వేసిన శ్రీ వాజ్‌పాయ్ శుక్రవారం ఉదయం ఇక్కడకు వచ్చారు. ఇక్కడకు వచ్చిన వెంటనే ఆయన ముఖ్యమంత్రి శ్రీ సుందర్‌లాల్ పట్వా, బి.జె.పి. అఖిల భారత ప్రధాన కార్యదర్శి శ్రీ కుషాభావ్ ఠాకరే, రాష్ట్ర పార్టి అధ్యక్షుడు శ్రీ లాఖిరామ్ అగర్వాల్, తదితర నాయకులతో సమావేశమయ్యారు. శ్రీ వాజ్‌పాయ్ ఉదయం 10-30 గంటల ప్రాంతంలో శ్రీ పట్వా, శ్రీ ఠాకర్‌లతో కలిసి విదీష వెళ్లారు. సాయంత్రం ఆయన అక్కడ బహిరంగ సభలో పాల్గొంటారు. శ్రీ వాజ్‌పాయ్ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ప్రతాప్‌భానుశర్మపై పోటీ చేస్తారు. శ్రీ భానుశర్మ గత ఎన్నికల్లో బి.జె.పి. అభ్యర్థి శ్రీ రాఘవ్‌జీ చేతిలో ఓడిపోయారు.

1984లో శ్రీ వాజ్‌పాయ్ గ్వాలియర్ నియోజకవర్గం నుండి పోటీ చేశారు. ఆయన లక్షకు పైగా ఓట్ల తేడాతో అప్పుడు శ్రీ మాధవ రావు సింధియా చేతిలో పరాజయం పాలయ్యారు.

శ్రీ సింగం బసవపున్నయ్య,(కాం.)

డా. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు,(తె.దే.)



శ్రీ అల్ల నారోజీరెడ్డి,(బి.జె.పి.)

తెనాలి స్థానానికి ముక్కోణపుపోటీ

గుంటూరు, ఏప్రిల్ 26: (నవవార్త) : మధ్యంతర ఎన్నికలలో తెనాలి స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సింగం బసవపున్నయ్య గెలుపు నల్లేరుపై బండి నడకగానాక, ప్రస్తుతం కష్టసాధ్యంగా ఉందని రాజకీయ పరిశీలకుల భావన.

1989లో జరిగినా పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సింగం బసవపున్నయ్య తన సమీప తెలుగుదేశం నుండి వెంకటేశ్వర్లుపై 64,188 ఓట్ల మెజారిటీ సాధించటమేగాక, కొన్నిరోజుల అసెంబ్లీకి పోటీచేసిన అభ్యర్థులకన్నా శ్రీ సింగానికి అధిక్యత లభించింది.

తొమ్మిదవ లోక్‌సభ 15 నెలల కాలంలోనే రద్దు కావటం, తిరిగి వెంటనే ఎన్నికల జరగటం, పైకాలంలో పార్లమెంటు సమ్మెలు దేసిన పనులు లేకపోగా కార్యకర్తలకు, ప్రజలకు దూరంగా ఉండటంతో ఇదే నాయకులు అసెంబ్లీకంగా ఎన్నికలజరిగిన మినాళ్లన పరిస్థితి ఏర్పడటంతో కార్యకర్తలలోనూ, ప్రజలలోను ఎన్నికలపట్ల గతంలో మాదిరి ఉత్సాహం కనబడటంలేదు.

కార్యకర్తల సమావేశాలు జరుపటంతో కార్యకర్తలలో ఉత్సాహం గతంలో మాదిరిగా ఉండి తె.దే. అభ్యర్థి డా. ఉమ్మారెడి గెలుపుకు గ్రామ గ్రామాన ప్రచారం చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టి అతికారపూర్వకంగా అభ్యర్థుల పేర్లు ప్రకటించటం ఆలస్యం చేయటంతో నాయకులుగాని, కార్యకర్తలుగాని, ప్రచారానికి ఉత్సాహం కనబడుతున్నట్టులేదు.

దేశం కాంగ్రెస్ పార్టుల పరిస్థితి ఇలా ఉంటే భారతీయ జనతాపార్టీ తన అభ్యర్థిగా దుగ్గిరాల నియోజకవర్గం కొల్లి పరమేశ్వరం మున్నంగి గ్రామానికి చెందిన విద్యావంతుడు, యువకుడైన శ్రీ అల్ల నారోజీరెడ్డిని నిలపటంతో శ్రీ రెడ్డి చాపక్రింద నీరులా పార్లమెంటు పరిధిలోని 6 నెంబ్లీ స్థానాలలోని కార్యకర్తల సమావేశాలు జరుపుతూ, ప్రచారంలో అగ్రగామిగా ఉండటం గమనార్హం.

బి.జె.పి.కి అధికంగా ఉండగా ఉన్న బ్రాహ్మణులు, వైశ్యులు, బి. జె.పి.ని బలపరుస్తున్నట్లు తెలుస్తోంది.

బి.జె.పి. పట్ల కాంగ్రెస్ వారే కాకుండా, తెలుగుదేశం పార్టివారు, ముఖ్యంగా యువతరూడా మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది.

ఓటూరు కాంగ్రెస్ పార్టీ ఓట్లను నిలబెడుతుందని కాంగ్రెస్ నాయకులే పేర్కొనటం గమనార్హంకాగా తెలుగుదేశానికి చెందిన నాయకులు, యువత బి.జె. పి. పట్ల మొగ్గుచూపటంవల్ల దేశం ఓట్లుకు గూడా కొంత నష్టంతో కూలేదని తె.దే.వర్గాలు భయాందోళన చెందుతున్నారు.

శ్రీ నారోజీరెడ్డి రాజకీయ కుటుంబానికి చెందినవారు ఆయన మామ శ్రీ లంకిరెడ్డి లక్ష్మారెడ్డి గతంలో దుగ్గిరాల శాసనసభ్యునిగా పనిచేశారు. శ్రీ రెడ్డికి మున్నంగి, పల్లపావురం తదితర ప్రాంతాలలో బంధువర్గం మిత్రవర్గం అమితంగా ఉంది. పట్టణ ప్రాంతాలలో బి.జె.పి. పట్ల ఓటర్లు ఉత్సాహం చూపుతున్నారు. ఈ కారణాలవల్ల కాంగ్రెస్, తెలుగుదేశం, భారతీయ జనతాపార్టీల మధ్య ముక్కోణపు పోటీ తప్పదు.

పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాలలో మంగళగిరి, దుగ్గిరాల, తెనాలి, వేమూరు, రేపల్లె నియోజకవర్గాలలో, శ్రీ గోళి హిరాంజనేయులు, శ్రీ నక్షిబండి వెంకటరెడ్డి, శ్రీ నాదెండ్ల భాస్కరరావు, శ్రీ అంబటి ధర్మారావు, శ్రీ అంబటి రాంబాబు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అవటిగడ్డలో దేశానికి చెందిన శ్రీ సింహాద్రి సత్యనారాయణ నిడుమోలులో శ్రీ పి. రామయ్య సి.పి.ఎం. ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఏజెంట్లు కావలెను

1992 క్యాలెండర్లు, కీచెయిన్, నాప్కిన్, డైరీ, గిఫ్ట్ సంచి, స్టిక్కర్లకు ఆర్డర్లు సేకరించు ఏజెంట్లు కావలెను ఆకర్షణీయమైన కమీషన్.
Sakthi Trading Corporation
P.B.No. 95, Sivakasi

ఆగ్నేయ రైల్వే టెండర్లు

వాల్తేరు డివిజనులోని కె.కె. లైనుపై యీ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు అనుభవంగల కంట్రాక్టర్ల నుండి వేర్వేరు సీల్డు టెండర్లు (Tender Notice No. 26/91/KKI/WAT/Engg) కోరబడుచున్నవి.

(1) కె.కె. లైనుపై మనబర్ మరియు జర్తి స్టేషన్ల మధ్య సెక్షనులోని ట్రాకు సెన్సులోనికి 3,000 ఘ.మీ. కంకర సరఫరాచేసి, ట్రాకులోనికి నర్దుబాటు చేయుట. (2) కె.కె. లైనుపై జర్తి మరియు మల్లిగుర స్టేషన్లమధ్య సెక్షనులోని ట్రాకు సెన్సులోనికి 6,000 ఘ.మీ. కంకర సరఫరాచేసి. ట్రాకులోనికి నర్దుబాటు చేయుట.

టెండరుతో చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము ఐటం నెం. (1) నుండి (2)లకు క్రమముగా రు. 10,000/-లు మరియు రు.20,000/-లు సమారు కంట్రాక్టు విలువ ఐటం నెం. (1) నుండి (2) లకు క్రమముగా రు.5,00,000/-లు మరియు రు.10,00,000/-లు.

రైల్వేకు ఎటువంటి అసౌకర్యము కలిగించకుండా ఇంజనీర్ ఇన్‌ఛార్జీ వారు నిర్దేశించిన ప్రదేశములలో ట్రాకు ప్రక్కన రైల్వే ఏరియాలోపల కురసి స్టోన్‌కు కంట్రాక్టర్లను అనుమతించెదరు. బ్లాస్టింగ్ ఆపరేషన్‌లు అనుమతించబడవు. నిబంధనలలోని రూల్సు మేరకు రాయల్టీ ఛార్జీలు రాబట్టుకొనబడును.

టెండర్లు తేది 3-5-91 సా.15-00 గంటలవరకు స్వీకరించి, అదే రోజు సా.15-30 గంటలకు హాజరైన టెండర్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

టెండరు ఫారములు (ఇతరులకు మార్చుకొనరాదు) వివరములను సెట్టు 18 రు.50/-లు (తిరిగి యివ్వబడదు) లను డివిజనల్ క్యాషియర్ అండ్ పే మాస్టర్, ఆగ్నేయరైల్వే/ వాల్తేరువారికి గాని లేదా విశాఖపట్నం మినహా వాల్తేరు డివిజనులోని ఏ స్టేషనుమాస్టరుకైనా చెల్లించి సదరు రశీదును దాఖలు చేసుకొని యీ దిగువ సంతకముదారుని కార్యాలయము నుండి ఫారములు పొందవచ్చును.

టెండరర్లు తమ టెండరుతో పాటు సరఫరా చేయనున్న 50ఎం.ఎం. సైజు నమూనా కంకరను 15.24 సెంటీమీటర్ల ఎత్తుగల మూడు గాజు సీసాలలో సీలుచేసి, టెండరర్ల సంతకము తేదీతో యివ్వవలెను. ఇది కాకుండా సదరు రాతికంకర బ్లాకులు 6"X6"X12" సైజుని మూడింటిని కూడా టెండరుతో యివ్వవలెను. నమూనాలను టెండర్లు తెరచేరోజున యివ్వవలసి వుంటుంది. పోస్టులో టెండర్లు దాఖలు చేసుకొనే వారు నమూనాలను టెండర్లుగానీ, వారి ప్రతినిధులుగానీ టెండర్ల తెరచురోజున తీసుకొని రావలయును. టెండరు పెట్టెను నిర్ణీత సమయమునకు తెరచిన తరువాత టెండర్లతో నమూనాలు జతపరచవచ్చును సదరు టెండర్లు విప్పిచూడరు. నమూనా జతపరచని టెండరు కవర్లను మాత్రమే తెరచి పోజరైన టెండరర్ల లేదా వారి ప్రతినిధులు సమక్షంలో పదివెదరు.

మనిఆర్డరు ద్వారా టెండరు ఫారముల ఖరీదు అంగీకరించబడదు.

టెండరు ఫారములు టెండర్లు తెరచు తేదీకి ముందురోజు అనగా 2-5-91 సా. 17-00 గంటలవరకు జారీచేయబడును.

డివిజనల్ రైల్వేమేనేజర్
(ఇంజనీరింగ్), వాల్తేరు

Engg 31/dt.18-4-91.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్
సివిల్ ఇంజనీరింగ్
మెయింటేనెన్స్ డివిజన్
షార్ సెంటర్
శ్రీహరికోట-524124

టెండరునోటీసు

No.SCF:EMD:PT/1/91-92

ఈ దిగువ ఎసిక్రాను సి.పి.డబ్ల్యు.డి. ఎంఇఎస్, రైల్వేలు మరియు రాష్ట్ర పి.డబ్ల్యు.డి.కు చెందిన తగిన తరగతికి చెందిన కాంట్రాక్టర్ల నుండి సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పనిపేరు: ఆగ్.

ఆదర్శవంతంగాచిత్తూరు

తిరుపతి, ఏప్రిల్ 26 (నవవార్త) చిత్తూరు నియోజకవర్గంకు పోటీ చేస్తున్న బి.వి. శ్రీనాధరెడ్డి నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన అనంతరం మాట్లాడుతూ గతంలో జడ్.పి.పి. మాట్లాడుతూ గతంలో

'దేశం' అభ్యర్థి హామీ

జడ్.పి.పి. చైర్మన్‌గా గెలిపించారు. జిల్లాలో ఎన్నో అభివృద్ధికరమైన సంక్షేమ కార్యక్రమాలను చేయగలిగాను జిల్లాను ఆదర్శవంతంగా వుండేట్లు తీర్చిదిద్దేందుకు నా శాయశక్తుల కృషి చేస్తానని హామీ యిచ్చారు.

ప్రభుత్వం 2 కోట్ల రూపాయలు కేటాయించిందని పట్టువరిశ్రమ, డైరీ, చెరకు ఫ్యాక్టరీకి నీటి సమస్య తీరుస్తానని, కార్యకర్తలే కాక అందరూ సహాయపడి ఓట్లువేసి గెలిపించమని విజ్ఞప్తి చేశారు. తిరుపతి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న పి. సుబ్బయ్య మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీని ఓడించి తెలుగుదేశం పార్టీ గెలిచేటట్లు చేయమని, తిరుపతి పట్టణ అభివృద్ధికి, ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తానని అన్నారు.

మాజీ మంత్రి శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లోక్‌సభ స్థానాలను డి.టి.పి. గెలుచుకుంటుందని అన్నారు.

శాసనసభ్యులు గోపాలకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి రాజ్యసభ మాజీ సభ్యుడు మనోహర్ తదితరులు సమావేశంలో మాట్లాడారు.

ఎన్నికలసమయంలోనే గుర్తుకు వస్తామా

కందుకూరు, ఏప్రిల్ 26 [నవవార్త] కందుకూరులో జరిగిన తెలుగుదేశం కార్యకర్తల సమావేశంలో కార్యకర్తల నుద్దేశించి నాయకులు ప్రసంగిస్తుండగా కొందరు అడ్డుతగిలి ఎన్నికలు ప్రకటించగానే కార్యకర్తలు నాయకులకు గుర్తుకు వస్తారు కాని, ఎన్నికల తర్వాత వారిని గురించి పట్టించుకోరని విమర్శించారు.

1983 నుంచి పార్టీని నమ్ముకున్న మేము ఎన్నో ఇబ్బందులు నెదుర్కొంటున్నాము. పట్టించుకొన్న నాధుడే లేడు అని ఒక కార్యకర్త ఆగ్రహం వ్యక్తం చేశారు.

లింగ సముద్రం మండలాధ్యక్షుడు శ్రీ నరశింహారావు ప్రసంగంతో కార్యకర్తలు కొంత సర్దుమణిగారు. ఈ సంఘటనకు తెలుగుదేశం అభ్యర్థి శ్రీ డేగా నరశింహారెడ్డి, ప్రకాశంజిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీ గుత్తా వెంకటసుబ్బయ్య, కావలి మాజీ ఎం.ఎల్.ఏ. తదితరులు నిశ్శేషులైనారు.

సివిల్ రీజియన్స్ మెంబర్‌గా జయరామిరెడ్డి

తిరుపతి, ఏప్రిల్ 26 (నవవార్త) ఎస్.వి.యు. ఇంజనీరింగు కాలేజి, తిరుపతి కెమిస్ట్రీ ప్రొఫెసర్ ఎస్. జయరామిరెడ్డి ఎన్‌విరాన్ మెంటల్ మేనేజిమెంట్ ఆఫ్ హిల్ రీజియన్స్ మెంబరుగా నియమితులయ్యారు.

సైకిల్ దొంగ అరెస్టు

సింగరాయకొండ, ఏప్రిల్ 26 (నవవార్త): స్థానిక డా. జయరామ్ వైద్యశాల ఎదుట, పెట్టిన రెండు సైకిళ్లను అపహరించిన ఒంగోలుకు చెందిన గుడ్లపట్ల ఆంజనేయులును ఎస్.ఐ. శ్రీ చాంద్ నాయక్ తమ సిబ్బందితో అరెస్టు చేసి సైకిళ్లను స్వాధీనపర్చుకొని కోర్టుకు హాజరుపర్చారు.

ఖమ్మంనుండి నమాజ్‌వాది జనతాదల్ తరపున పోటీచేస్తున్న శ్రీ అర్వపల్లి విద్యాసాగర్ నామినేషన్ పత్రాలు దాఖలుచేస్తున్న దృశ్యం.

చిత్తూరులో రెండుసీట్లకు బి.ఎస్.పి. పోటీ

తిరుపతి, ఏప్రిల్ 26 (నవవార్త): చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయుచున్న మాజీ జడ్.పి.పి. చైర్మన్ జి.వి. శ్రీనాధరెడ్డి నామినేషన్ దాఖలు చేసారు.

తిరుపతి నియోజకవర్గం (రిజర్వు సీటు)కు పలమనేరు శాసనసభ్యుడు, మాజీ మంత్రి పి. సుబ్బయ్య బుధవారం నామినేషన్ పత్రాలను జాయింట్ కలెక్టర్ ఎ. మధుసూధనరెడ్డికి అందచేశారు.

చిత్తూరు నియోజకవర్గం నుంచి మొత్తం ఎనిమిది మంది నామినేషన్లు దాఖలు చేయగా, తిరుపతి రిజర్వుడు నియోజకవర్గం నుంచి మొత్తం ఆరుగురు నామినేషన్లు దాఖలు చేశారు.

చిత్తూరుకు వి. సురేంద్రకుమార్ (టి.డి.పి. డమ్మీ), ఎన్. రామచంద్ర (బహుజన సమాజ్ పార్టీ), తిరుపతి రిజర్వుడు సీటుకు పి. అంజయ్య (బహుజన సమాజ్ పార్టీ) ఎం. గట్టన్న (ఇండిపెండెంటు)గా నామినేషన్లు దాఖలు చేశారు.

ఉచిత వైద్య శిబిరం

గూడూరు, ఏప్రిల్ 26 (నవవార్త) : నెల్లూరు పట్టణంలోని అపోలో ఆసుపత్రి డాక్టర్లచే గూడూరు డి.ఎన్.ఆర్. కమ్యూనిటీ హాలులో బుధవారం నాడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది.

గూడూరుకు గృహాలు

1990-91 కి నాయుడుపేట మండలం మేనకూరులో 2090 శాశ్వత గృహాల నిర్మాణం చేపట్టడం జరిగిందని గూడూరు డివిజన్ పౌరసంబంధాల శాఖ అధికారి శ్రీ టి. వేణుగోపాల్ తెలిపారు.

బస్టాండ్‌లో నగలు చోరీ

గుంటూరు, ఏప్రిల్ 26 (నవవార్త) : స్థానిక ఆర్. టి. సి. బస్టాండ్ ఇటీవల కాలంలో జేబుదొంగలు, జూదరులు, వ్యభిచారులకు నిలయంగా మారుతోంది. కోట్లాదిరూపాయలు వెచ్చించి నిర్మించినా విద్యుత్ పోయినప్పుడు వరైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకపోవటం, పైగా తగిన ఆర్. టి. సి. లేదా పోలీస్ రక్షణ సిబ్బంది లేకపోవటంతో ప్రయాణీకులకు ఎలాంటి భద్రత లేకుండా పోయింది.

ఇదిలాఉండగా రెండు రోజులక్రితం కొందరు పోకిరి వాళ్లు విద్యుత్ పోయిన సమయంలో బస్‌కోసం వేచి ఉన్న ఒక యువతిపట్ల అసభ్యకరంగా ప్రవర్తించి అత్యాచారం జరువబోయారు. అయితే ఈ విషయాన్ని బైటకు చెప్పుకోలేక ఎటులనో వారిబారినుండి తప్పించుకొని బస్సెక్కి వెళ్ళిపోయింది.

గురువారంనాడు నెల్లూరు బస్‌కోసం వేచివున్న బంగారం వ్యాపారి శ్రీ మాధవరావును ఇద్దరు దుండగులు కత్తితో పొడిచి సుమారు 20 వేలు విలువగల బంగారు నగలు, మూడు వేలు నగదు అపహరించుకొని వెళ్లారు. వ్యాపారి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

తె.దే.అభ్యర్థికి హితోపదేశాలు!

గుంటూరు, ఏప్రిల్ 26 (నవవార్త): క్రొత్తగా ఎన్నికల రంగంలోకి దిగిన గుంటూరు తె.దే. అభ్యర్థి శ్రీ లాల్‌జాన్‌బాషాకు బుధవారం సాయంత్రం తె. దే. కార్యాలయంలో జరిగిన ముఖ్య సమావేశంలో పార్టీ పెద్దలు డాక్టర్ రత్తయ్య, శ్రీ జె.ఆర్.పుష్పరాజ్, శ్రీ నెద్రి సుబ్బారావు, శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు ఎన్నికల్లో ఎలా నడుచుకోవాలి అన్న విషయంపై హితోపదేశాలు చేశారు.

ఎన్నికల ప్రచారానికి వెళ్లేటప్పుడు అన్ని కులాల వారిని వెంటవెట్టుకుని వెళ్లాలని మందిడన్నారు. కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ జరిపే అవకాశాలున్న బూత్‌లను గుర్తించి అక్కడ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఒక్కో వార్డుకి నలుగురితో ఎన్నికల కమిటీలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. తె.దే.కౌన్సిలర్‌లు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

చైర్మన్‌గా శ్రీనివాసన్

తిరుపతి, ఏప్రిల్ 26 (నవవార్త) : చిత్తూరుజిల్లా ప్రజాపరిషత్ చైర్మన్‌గా నగరి మండలాధ్యక్షులు, వైస్ చైర్మన్ వి. కె. శ్రీనివాసన్ బుధవారంసాయంత్రం పదవీ బాధ్యతలు స్వీకరించారు.

కావలిడివిజన్ పాతబిట్రగుంటలో ఉత్తమఉపాధ్యాయుడు శ్రీటంగుటూరి రామమూర్తిని సన్మానిస్తున్న గ్రామసర్పంచ్ శ్రీ పార్థసారిధిరెడ్డి

ఆర్థికాభివృద్ధికికృషి చేస్తా

తిరుపతి, ఏప్రిల్ 26 (నవవార్త) : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఐ) రాష్ట్ర మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి లీలా బలరాం నవవార్తతో మాట్లాడుతూ రాయలసీమ నాల్గు జిల్లాలలో మహిళా సమాఖ్యలను నెలకొల్పి ఆయా స్థలాలలో లభ్యమవడే ముడిసరుకులు సహాయంతోనే జీవనోపాధి కల్పించగలుగుటకు కృషిచేశానని ఆమె తెలిపారు.

చిత్తూరు జిల్లాలో 160 మహిళా మండలులు, కడప జిల్లాలో 120 మహిళా మండలులు, అనంతపూర్ జిల్లాలో 50, కర్నూలు జిల్లాలో 35, మరికొన్ని ప్రైవేటు మండలులు 50 వున్నాయని వీటి ఆర్థికాభివృద్ధికై కృషిచేస్తానన్నారు.

పౌరహక్కుల సంఘ సభలను జయప్రదం చేయండి

కావలి, ఏప్రిల్ 26 (నవవార్త) : ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం 7వ రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 27, 28 తేదీలలో కరీంనగర్ పట్టణంలో కళాభారతిలో జరుగుతాయి.

ఈ మహాసభలో ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రణధీర్‌సింగ్ 27 ఉదయం ప్రతినిధులను ఉద్దేశించి ప్రారంభోపన్యాసం చేస్తారని ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘ అధ్యక్షుడు శ్రీ అబ్బాయిరెడ్డి తెలిపారు.

వివిధ జిల్లాల కార్యదర్శుల నివేదికలు, వాటిపై విస్తృతమైన చర్చలు జరుగుతాయని 28 ఉదయం రాష్ట్ర కార్యదర్శి నివేదిక మీద చర్చ జరుగుతుందని, మధ్యాహ్నం కొత్తగా రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఎన్నుకోవడం జరుగుతుందని, రాష్ట్రంలోని పౌర హక్కుల పరిస్థితిని సమీక్షించి తీర్మానాలు చేయడం జరుగుతుంది. సాయంకాలం ఎట్టబంలో పెద్ద ఊరేగింపు, బహిరంగ సభలు జరుగుతాయి. ఈ మహాసభలలో పాల్గొనవలెనని పౌరహక్కుల సంఘం కార్యదర్శి సి. సుబ్రహ్మణ్యం కోరారు.

పొన్నూరులో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎం.ఆర్.టి. కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్ష శిబిరం నిర్వహించినప్పటి చిత్రం. సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ ఎన్. ప్రసాదరావు ప్రభృతులు పాల్గొన్నారు.

కాపునాడు ఏపార్టీకి అంకితంకారాదు

గుంటూరు, ఏప్రిల్ 26 (నవవార్త) : కాపునాడు ఒకేపార్టీకి అంకిత భావంతో ఉండవలసిన పనిలేదని, కాపులకు ఏ పార్టీ తగిన గుర్తింపునిస్తుందో ఆ పార్టీకి కాపులంతా రాష్ట్ర స్థాయిలో పూర్తి సహకారాన్ని అందించాలని కాపునాడు రాష్ట్ర నాయకులు శ్రీ ఉగ్గిరాల దానయ్యరావు అన్నారు.

ప్రస్తుత ఎన్నికల్లో కాపులకు ఏ పార్టీ ఎక్కువ సీట్లు ఇచ్చిందో ఆ పార్టీ అభ్యర్థులందరిని గెలిపించాలన్నారు. దీని వలన తమ ప్రధాన సమస్యగా నిలిచిన కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులస్తులను బి. సి.ల జాబితాలో చేర్చించుటకు తగిన బిల్లు తీసుకొచ్చేందుకు వీలవుతుందన్నారు.

గతంలో శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీ వల్లంరాజు కృషివలన కాపులను బి. సి.లలోకి చేర్చించే అవకాశం కలిగిందని, అయితే కాపులలో కొందరు వ్యతిరేకించుటవలన మంచి అవకాశాన్ని జారవిడుచుకున్నామని అన్నారు. ఈ సారి ఎన్నికల్లో కాపు అభ్యర్థులందరిని గెలిపించుకొనుటవలన గతంలో జారవిడుచుకున్న అవకాశాన్ని పునరుద్ధరించుకోవటానికి అవకాశం కలుగుతుందన్నారు. తద్వారా కాపునాడు కూడా మరింత బలపడగలదన్నారు.

కాపునాడు ఏ ఒక్కపార్టీ జేబు సంస్థ కాదని, ఆ సంస్థ బలాన్ని గుర్తించి తగిన నిష్పత్తిలో కాపులను అభ్యర్థులుగా ఎంపిక చేసిన పార్టీ విజయానికి కాపులు కృషి చేయాలని శ్రీ దానారావు కోరారు.

ప్రకాష్‌రాజు నియామకం

గుంటూరు, ఏప్రిల్ 26 (నవవార్త): గుంటూరుజిల్లా కాంగ్రెస్ ఎస్.సి. ఎస్.టి. సెల్ కమిటి జనరల్ కన్వీనర్‌గా శ్రీ మేళం ప్రకాష్‌రాజును నియమించారు జిల్లా కమిటి చైర్మన్ శ్రీ ఎం. అంకాలు దీన్నిస్వాగతించారు.

తెనాలి పార్లమెంటు స్థానానికి తె.దే. అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చెయ్యడానికి వెడుతున్న డా. ఉమ్మారెడ్డితోపాటు డా. కోడెల శివప్రసాద్, శ్రీ యర్లపాటి వెంకట్రావు ప్రభృతులు. ప్రక్కన నామినేషన్ దాఖలు చేస్తున్న డా. ఉమ్మారెడ్డి.

కనుమళ్ళలో దొంగతనం

సింగరాయకొండ, ఏప్రిల్ 26 (నవవార్త): సింగరాయకొండ మండలంలోని కనుమళ్ల గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన దొంగతనంలో లక్ష్మీనరశు ఇంటిలో 5 వేల రూపాయల నగదు, 9 బంగారపు గాజులుతోసహా మొత్తం 32 వేల రూపాయల విలువగల వస్తువులు దొంగలు అపహరించినట్లు తెలిసింది. దొంగతనం జరిగిన సమయంలో భార్య, తల్లి ఇంట్లో నిద్రించుచున్నట్లు గాను, తాను స్వంత పనిపై తిరుపతి వెళ్లినట్లుగానుత లక్ష్మీనరశు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు కందుగూరు సి.ఐ. శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారు.

భద్రాద్రిలోనామినేషన్లు

భద్రాచలం, ఏప్రిల్ 26 (నవవార్త) : భద్రాచలం పార్లమెంటరీ నియోజకవర్గానికి ఇంతవరకు ఏడుగురు అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలుచేశారు.

భద్రాచలం నియోజక వర్గానికి కాంగ్రెస్ (ఐ) తరపున గతంలో గెలిచిన శ్రీమతి కె. కమలకుమారి పోటీచేస్తుండగా, గతంలో ఓడిపోయిన సి.పి.ఐ. అభ్యర్థి శ్రీ సోడే రామయ్య పోటీ చేస్తున్నారు. జనతాదల్ (ఎస్) తరపున వాణి రమణారావు, సి.పి.ఐ. (ఎమ్.ఎల్.) ప్రజాపంథా తరపున శ్రీ లోయ ప్రభాకరరావు డెమ్మీ అభ్యర్థిగా కొవ్వసి చినశంకరదాసు, ఇండిపెండెంట్లుగా లోతుల రెచకుడు, శ్రీ శ్రీరామమూర్తి పోటీచేస్తున్నారు. బి.జె.పి. అభ్యర్థిగా జి. ధనంజయరాజు కూడా ఎన్నికల బరిలో వున్నారు.



కావలి కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ శ్రీ మస్తాన్ షరీఫ్ నీటి సమస్యను గురించి తీవ్రంగా మున్సిపల్ కమీషనర్ కం స్పెషల్ ఆఫీసర్‌తో పరిస్థితిని వివరిస్తున్న దృశ్యం.

దక్షిణమధ్యరైల్వే

టెండరు నోటీసు

నం.CW/148/WV/4634 తేది:15-4-91

జాతీయరహదారి-విజయవాడ-డోర్నకల్-భద్రాచలం రోడ్ జంక్షన్లపై రూ. [illegible] విడివిడిగా పనులను చేయుటకుగాను ఓపెన్ టెండర్లు సర్వసంబంధిత/రేట్ షెడ్యూలుమీద 17-5-91నాడు మ.1-00 వరకు క్రింది సంతకందారునికే కోరబడుచున్నవి.

క్ర. సం.	పనివివరణ	సుమారు విలువ రూ.	డిపాజిట్ చేయవలసిన ధరావత్తు సొమ్ము మొత్తం రూ.
1.	విజయవాడ-ఖమ్మం సెక్షన్లమీద సబ్-స్టాండర్డ్ క్వార్టర్లు మెరుగుపరచుట.(60 యూనిట్లు)	9.1 లక్షలు	18,200/-
2.	ఖమ్మం-గార్ల మరియు డోర్నకల్ సెక్షన్ల మీద సబ్-స్టాండర్డ్ క్వార్టర్లు మెరుగుపరచుట.(65 యూనిట్లు)	9.8 లక్షలు	19,600/-
3.	భద్రాచలంరోడ్డువద్ద రెండు అంతస్తుల టైపుII క్వార్టర్లు 20 యూనిట్లు నిర్మాణం.	13.18 లక్షలు	20,000/-
4.	O.H.E.డిపో వద్ద ప్రస్తుతంవున్న నాలుగు చక్రాల టవర్‌వేగన్ షెడ్ హౌస్‌ను ఎనిమిది చక్రాల వేగన్ షెడ్డుగా విస్తరణచేయుట.	1.74 లక్షలు	4,343/-
5.	LCSనం.లు 90, 92, 99, 102, 103 మొ.(12 నం.లు) వద్ద పక్కా డ్యూటీ బంకులు నిర్మాణం.	1,90,280	4,757/-

గమనిక:-

ప్రతిపని దేనికదే ఒక విడిపని

1. టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయంనుండి పొందిన నిర్ణీత ఫారంలందే వుండవలెను. ఇటువంటి 1 నుండి 3 వరకు టెండరుపారం ఖరీదు రూ.250/- (రెండు వందల ఏభైయి) ఎపిజిఎస్‌టి రూ.15-15రూ (పదిహేను రూపాయల పదిహేను పైసలు మాత్రం) మొత్తం రూ.265.15లకు టెండరు పారం ఒక్కింటికి ఇటువంటి 4 మరియు 5లకు రూ.100/- ఎపిజిఎస్‌టి రూ. 6.05 మొత్తం రూ.106-50లను స్వయంగా డివిజన్‌ల/సివిక్షేషన్‌ల/రైల్వే, సికింద్రాబాద్/గుంతకల్/విజయవాడ/వాల్తేరు లేదా దక్షిణ మధ్య రైల్వే స్టేషన్ మాస్టర్‌కైనాగాని చెల్లించి, ఆ రసీదును టెండరుపారం జతపర్చి అభ్యర్థించు లేఖతోపాటు పంపవలెను. ఈ కార్యాలయంనుండి కూడా చెల్లింపులు అంగీకరించబడవు మరియు ఈ సొమ్ము తిరిగి యివ్వబడదు. ధరావత్తుసొమ్ము 17-5-91నాడు మ. 3-00 గం.లకు ముందుగా రద్దుచేయబడుతుంది.
2. టెండరుతోపాటు ధరావత్తుసొమ్ము జతచేయని టెండర్లు అప్పటికప్పుడు తిరస్కరించబడును.
3. ఈ దిగువ సంతకందారుని కార్యాలయంనందు 17-5-91నాడు మ.3-00 గం.లకు తెరవబడును. టెండర్లు తెరుచు సమయంలో హాజరుకాగోరు టెండరుదార్లు హాజరుకావచ్చును.
4. ఒకవేళ ఏకారణంచేతనైనా 17-5-91నాడు సెలవుదినమయినట్లయితే టెండర్లు మరునటి పనిదినము తెరువబడును.

డివిజనల్ రైల్వేమేనేజర్ (నిర్మాణ)
సికింద్రాబాద్

PUB 45/91-92.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నం.G/E 1/91-92 తేది.15.4.91

ఈ క్రింద పేర్కొనబడిన క్రింది సంతకందారునిచే అనుభవము, లైసెన్సువున్న కాంట్రాక్టర్ల నుండి సీలుచేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

గుంతకల్ డివిజన్ ఫుంజాల్‌వద్ద పాత స్టాఫ్‌క్వార్టర్లు టైపుII యూనిట్లు 400లను తిరిగి నైపుణ్యం చేయుట.

1. అంచనావిలువ : రు.7,00,000/-
2. దరావత్తుసొమ్ము : రు.14,000/-
3. టెండరు డాక్యుమెంట్లు : రు.130/- (డాక్యుమెంట్లు ఖరీదు రు. 122+ ఎస్.టి. 5.5 1/2% 6.71+సర్చార్జి10% + [illegible] పోస్టు ద్వారా పంపబడినవో [illegible] 5.91(శుక్రవారం)నాటికి ముందు [illegible] పంపవలెను.
4. టెండరుడాక్యుమెంట్లు పొందుటకు : 2[illegible].4.91 నుండి పనిరోజులందైనా 9.30 నుండి 1.00 వరకు పొందవచ్చును.
5. టెండర్లుడాక్యుమెంట్లు అమ్ముబడుటకు : 23.5.91నాడు(గురువారం) 1.00 వరకు.
6. టెండర్లుజందుకొను ఆఖరితేది మరియు సమయం : 23.5.91నాడు (గురువారం) మ.3.00గం. వరకు.
7. టెండర్లుతెరచుటతేది మరియు సమయం : 23.5.91నాడు (గురువారం) మ.3.00 గం. వరకు.
8. పనికాలం : అంగీకారలేఖజారీచేసినతేది నుండి 4నెలలు(120రోజులు) వరకు.

గమనిక నిర్ధారించిన టెండరు ఖరీదును డివిజనల్ కేషియర్ (పే) దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్ లేదా తత్సంబంధిత స్టేషన్‌మాస్టరుకుగాని చెల్లించి, 26.4.91 నాడు ఉ.9.30 గం. నుండి మ.1.00 వరకు 23.5.91 తేదివరకు ఏ పనిదినమునైనా, టెండరు డాక్యుమెంట్లు సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్ వారి కార్యాలయం నుండి పొందవచ్చును.

2. టెండరు ఫారంలకై అభ్యర్థించు అభ్యర్థనలు పోస్టుద్వారా 17.5.91 నాడు మ.1.00 వరకు అంగీకరించబడును. పోస్టుద్వారా పొందగోరినట్లయితే అదనంగా రు.50లను టెండరు బుక్‌లెట్ ఖరీదుతోపాటు టెండరుఫారంల జారీకై అభ్యర్థించు లేఖతోపాటు నగదు రూపేణా చెల్లించవలెను.
3. టెండరుఫారంలు బుకింగ్‌చేయబడవు మరియు టెండరుఫారంల ఖరీదు తిరిగి చెల్లించబడదు. ఈ కార్యాలయంనందు పరిపాలనా పరమైన చెల్లింపులు అంగీకరించబడవు.
4. దరావత్తుసొమ్ము సీనియర్ డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్, దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్ వారికి డి.డి. రూపంలో ఏదైనా షెడ్యూల్డ్ బ్యాంకు నుండి పొందినది గాని లేదా డివిజనల్ కేషియర్(పే) దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్ వారి నుండి పొందిన రసీదుగాని లేదా తత్సంబంధిత స్టేషన్‌మాస్టరు నుండి నిర్ణయించిన సొమ్మును చెల్లించి పొందిన నగదు రసీదును టెండర్లతోపాటు పొందపరచవలెను.
5. టెండరుఫారంలు ఈ దిగువ సంతకందారుని కార్యాలయమందు వుంచిన సీలు వేసిన పెట్టెలో ఉంచబడును.
6. టెండర్లతోపాటు లోపల ఏ పత్రాలైనా జతచేయని టెండర్లు అచ్చితంగా తిరస్కరించబడును.

PUB 40/90-91

(సం)సీనియర్ డివిజనల్,
ఎలక్ట్రికల్ ఇంజనీర్,
గుంతకల్-515801.

దక్షిణ మధ్య రైల్వే

ఇంజనీరింగ్ డిపార్టుమెంటు, గుంతకల్ డివిజన్

టెండరు నోటీసునం.902 తేదీ: 15 4 [illegible]

1-7-91 నుండి 30-6-92 వరకుగల కాలంలో యీ డివిజన్‌లోని వివిధ లోమలందు పనులు నిర్వహించడానికి సంక్షిప్త సాక్షుగ్ర సరఫరాచేయడానికి సర్వంటేజ్ రేటువిడ్డతిన విడివిడిగా సీలువేసిన టెండర్లు యీ క్రింది సంతకందారువిచే 3-6-91 నాడు మ.3 గం.ల వరకు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	జోన్ మరియు శాశ్వత మార్గం-సెక్షన్	పరిధి	సుమారు విలువ రూ.	చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము రూ.
1.	'A'శ్రీకాకుళస్తి	రేణిగుంట(మినహా)నుండి గూడూరు(మినహా)	8,00,000/-	16,000/-
2.	'B'రేణిగుంట నంధలూరు	రేణిగుంట(చేరి)నుండి తిరుపతి(మినహా)రేణిగుంట(మినహా) నుండి కోడూరు(మినహా)కోడూరు(చేరి నుండి ఒంటిమిట్ట(మినహా)	16,50,000/-	20,000/-
3.	'C'కడప కొండాపురం	ఒంటిమిట్ట(చేరి) నుండి యర్రగుంట్ల(చేరి) యర్రగుంట్ల(మినహా)నుండి తాడిపత్రి(చేరి)	12,50,000/-	20,000/-
4.	'D'గుత్తి	తాడిపత్రి(మినహా)నుండి నక్కనదొడ్డి(చేరి)	10,00,000/-	20,000/-
5.	'E'గుంతకల్లు(బిజి)	నక్కనదొడ్డి(మినహా)నుండి అదోని(చేరి)	6,00,000/-	12,000/-
6.	'F'రాయచూరు కృష్ణ	అదోని(మినహా)నుండి చిక్‌మగూరు(చేరి) చిక్‌మగూరు(మినహా)నుండి వాడి(మినహా)	13,00,000/-	20,000/-
7	'G'అనంతపూర్(బిజి&ఎంజి)	గుంతకల్లు(బిజి)ధర్మవరంమార్గంబొటర్‌దాటి ధర్మవరం వరకు(చేరి) (ఎంజి), గుత్తిజంక్షన్ క్యాబిన్ నుండి ధర్మవరం(బిజి) యార్డు(చేరి)	7,00,000/-	14,000
8.	'H'బళ్లారి(బిజి) హోస్పేట(బిజి)	గుంతకల్లు(బిజి)(మినహా)నుండిహోస్పేట (బిజి)(చేరి) మరియు తోర్నగల్లు నుండి రంజిత్‌పురా (రెండూచేరి)	6,00,000/-	12,000/-
9.	'I'గుంతకల్లు(ఎంజి)గుంతకల్లు ఓటర్ నహ	గుంతకల్లు(ఎంజి)యార్డునుండిధర్మవరం మార్గంపై బొటర్ సిగ్నల్ వరకు,గుంతకల్ దక్షిణ కాలనీ, అన్ని పనులుచేరి	15,00,000/-	20,000/-
10.	'J'గుంతకల్లు	గుంతకల్లువార్తకాలనీ(బిజి)యార్డుస్టేషన్‌భవనం మరియుగుంతకల్ లోమా,మరియు పరిసరాలలోని నీటి వనరులతోసహా	15,00,000/-	20,000/-
11.	'K'ద్రోణాచలం	గుంతకల్లు(ఎంజి)(మినహా)నుండి ద్రోణాచలం (చేరి)	8,00,000/-	16,000/-
12.	'L'నంద్యాల(పి)	ద్రోణాచలం(మినహా)నుండి నంద్యాల(చేరి)	9,00,000/-	18,000/-
13.	'M'నంద్యాల(జి) మరియుగిద్దలూరు	నంద్యాల(మినహా)నుండిదోనకొండ(మినహా)	7,00,000/-	14,000/-
14.	'N'కడిరి మదనపల్లి మరియు కలికిరి	ధర్మవరంస్టేషన్(మినహా) నుండినల్లచెరువు (చేరి), నల్లచెరువు(మినహా)నుండి పాకాల (మినహా)	9,00,000/-	18,000/-
15.	'O'పాకాల మరియు చిత్తూరు	తిరుపతి(చేరి) నుండి కాట్పాడి(మినహా)	15,00,000/-	20,000/-

పైన చెప్పిన 15 అంశాలు దేనికదే ఒక విడి టెండరు

టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్ణీతఫారంలందే వుండవలెను.

టెండర్లు రు. 100+6.05ఎస్.టి.లతో కలిపి (నూటఆరు రూపాయల ఐదు పైసలు మాత్రం)లను డివిజనల్ క్యాషియర్, దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్ లేదా దక్షిణ మధ్య రైల్వేకి చెందిన ఏ స్టేషన్ మాస్టర్‌కైనా చెల్లించి పొందిన రసీదును టెండరుఫారముల సరఫరాకై పంపు అభ్యర్థనతో జతపరచవలెను. ఒకవేళ టెండరు ఫారంను రిజిస్టర్‌పోస్టుద్వారా పొందగోరేట్లయితే రిజిస్టర్డ్ పోస్టు విత్ అక్నాలెడ్జిమెంట్ ఛార్జీల క్రింద అదనంగా రూ. 25/- (ఇరువది అయిదు రూపాయలు మాత్రం) చెల్లించవలసియుండును. ఏ పరిస్థితులలోను టెండరుఫారం ఖరీదు తిరిగి యివ్వబడదు.

టెండరు ఫారం 31-5-91 నాడు 12.00 గం.ల తర్వాత జారీ చేయబడదు. ధరావత్తుసొమ్ము చెల్లించుటకు ఆఖరు తేది. 31-5-91 మ. 3-00 గం.లు. ధరావత్తుసొమ్ము జతచేయని టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును. శాశ్వత ధరావత్తు సొమ్ము గల టెండరుదార్లు, దాని నిలువతెలుపుతూ వీరాక్సు కాపీని పొందుపరచవలెను. లేనిచో తిరస్కరించబడును. ఇండి/ఎస్‌ఇఎండి/బిటిసి/ఎస్‌సిఎస్‌టి/సాల్వెన్సీ సర్టిఫికేట్ లేనిపక్షంలో టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును. టెండరు ఫారములు బదిలీచేయబడవు.

టెండర్లు తెరువు సంతకందారుని కార్యాలయం నందు 3-6-91 నాడు మ. 3.30 గం.లకు తెరువబడును. టెండర్లు తెరుచు సమయంలో టెండరుదార్లు హాజరుకావచ్చును.

ఒకవేళ టెండర్లు 3-6-91తేది సెలవుదినమయిన ఎడల మరునటి పనిదినమున అనే సమయమున టెండర్లు తెరువబడును.

(సం) డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్),
గుంతకల్

PUB 42/91-92

హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల కే ప్రాధాన్యత

హర్యానాలో ఏకకాలంలోనే లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు జరగడం ఇది రెండవసారి. ఇందువల్ల జాతీయ సమస్యలు వెనక్కు నెట్టివేయబడతాయని, రాష్ట్ర, స్థానిక సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని భావిస్తున్నారు.

సాధారణంగా హర్యానాలో లోక్ సభసీట్లను అన్ని ప్రధాన పార్టీలు వంచుకుంటూ వచ్చాయి. 1977, 1984 ఎన్నికల్లోనే అలా జరగలేదు. 1977లో పది పార్లమెంటు సీట్లను ఓటర్లు జనతా పార్టీకి కట్టబెట్టారు. 1984 అన్నిటినీ కాంగ్రెస్(ఐ)కి అప్పగించారు. 1980లో ఐదు కాంగ్రెస్‌కి, ఐదు ప్రతిపక్ష పార్టీలకి దక్కాయి. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్(ఐ)కి నాలుగు, లోక్ దల్‌కి ఆరుసీట్లు వచ్చాయి.

ఇప్పటి వరకు హర్యానాలో పోటీ కాంగ్రెస్, ఇతర పార్టీలకి మధ్య జరుగుతూ వచ్చింది. 1986లో దేవీలాల్ ప్రతిపక్షాలను సంఘటితపరచి హర్యానా సంఘర్ష్ సమితి ఏర్పాటు చేశారు. కాంగ్రెస్(ఐ)ని అధికారం నుంచి తొలగించడమే సమితి ప్రధాన లక్ష్యం. ఈ ఆందోళన దేవీలాల్‌కు అసెంబ్లీలో అత్యధిక మెజారిటీ ప్రసాదించింది.

ఈనాడు హర్యానాలో ప్రతిపక్షాల ఐక్యత పూర్తిగా ఛిన్నాభిన్నమైపోయింది. ఓంప్రకాష్ చౌతాలా ముఖ్యమంత్రి పదవి స్వీకరించడంతో బి.జె.పి. అధికార లోక్ దల్ పార్టీకి మద్దతు ఉపసంహరించుకుంది.

తర్వాత అధికార లోక్‌దల్ పార్టీ జనతా దల్‌గా పేరు మార్చుకుని జనతా దల్, జనతాదల్(ఎస్)గా చీలిపోయింది. జనతాదల్(ఎస్) చంద్రుడు సమాజ్‌వాది జనతాదల్ అని పేరు పెట్టుకుంది. కాబట్టి ఇప్పుడు కాంగ్రెస్(ఐ) వ్యతిరేక కూటమి పూర్తిగా విచ్ఛిన్నమైపోయింది.

బన్సీలాల్‌ను కాంగ్రెస్ నుంచి తొలగించారు. కనుక కాంగ్రెస్(ఐ)లో కూడా చీలిక వచ్చింది. కాబట్టి ఆ పార్టీ గెలుపు తద్యమని గట్టిగా చెప్పలేము.

ఈసారి అన్ని పార్టీలు ప్రధానంగా అసెంబ్లీ ఎన్నికలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి.

ప్రధాన అభ్యర్థులు అందరు లోక్ సభ ఎన్నికల్లో పాల్గొనాలనుకోవడం లేదు. దేవీలాల్, బన్సీలాల్, భజన్‌లాల్, ఎన్.డి.ఎన్. సుర్జేవాలా వంటి నాయకులు సైతం అసెంబ్లీ ఎన్నికలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం వుంది. కనుక వారు అసెంబ్లీ ఎన్నికల్లోనే పాల్గొనాలను కుంటున్నారు.

కేంద్రంలో ఏ పక్షం అధికారంలోకి వస్తుందో స్పష్టంగా తెలియడం లేదు కనుక వారు ఈ వైఖరి అవలంబిస్తున్నారు. హర్యానాలో ఈసారి ఏ పార్టీ కూడా 'వెల్లువ'వల్ల అధికారంలోకి వచ్చే అవకాశం లేదు.

దేవీలాల్ కుటుంబ రాజకీయాల్లో కూడా అనేక మార్పులు వచ్చాయి. దేవీలాల్ చిన్న కుమారుడు రంజిత్ సింగ్ దేవీలాల్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొనమని కోరుతున్నారు. రాజ్యసభ సభ్యుడైన రంజిత్ సింగ్ కూడా అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొని రాష్ట్ర రాజకీయాలకు తిరిగి రావాలని చూస్తున్నారు.

అయితే ఓం ప్రకాష్ చౌతాలా మనుమడు దేవీలాల్‌ను జాతీయ రాజకీయాల్లోనే ఉండిపొమ్మని వత్తిడి చేస్తున్నారు.

బి.జె.పి. మొట్టమొదటిసారి ఈ రాష్ట్రంలో తాను స్వతంత్రమైనదని ప్రకటించుకుంది.

బన్సీలాల్‌కి ఇది ఆఖరు ప్రయత్నం. ఆయన హర్యానా వికాస్‌పార్టీ పేరిట ప్రచారం ప్రారంభించారు. ఎన్నికల్లో గెలుపు తమను వరిస్తుందని కాంగ్రెస్(ఐ) భావిస్తోంది. భజన్‌లాల్ సారథ్యంలో వారు ఎన్నికల సంరంభానికి సిద్ధమవుతున్నారు.



ఐదవ విడతగా 49 మందితో బి.జె.పి. అభ్యర్థుల జాబితా

ఎన్నికలు సమీపిస్తున్నాయి. నామినేషన్ల పర్వం పూర్తవబోతున్నది. వివిధ రాజకీయ పక్షాలు తమ అభ్యర్థుల జాబితాలు నిర్ణయించి ప్రకటించడంలో తలమునకలవుతున్నాయి. గతంలో జరిగిన ఎన్నికల వాతావరణానికి రేపటి పదవ లోక్‌సభ ఎన్నికలకు ఏమాదిరి పోలిక లేదు. ఈ పరిణామంతో పలు రాజకీయ పక్షాలు దేశంలో వివిధ నియోజకవర్గాలలో ఎన్నికల బరికి తరలించే అభ్యర్థుల ఎంపిక పట్ల అన్నికోణాల నుంచి పలు జాగ్రత్తలు, ముందు ఆలోచనలతో నిశిత దృష్టి పరిశీలనలతో నిర్ణయాలు తీసుకోవలసి వుంది. పర్యవసానంగా వివిధ రాజకీయ పక్షాలు తమ అభ్యర్థుల జాబితాలను రెండు, మూడు విడతలుగా విడుదల చేయవలసి వస్తోంది. అవసరమైతే, మరిన్ని పర్యాయాలు అవకాశం తీసుకోవలసి వుంటుంది కూడా.

భారతీయ జనతా పార్టీ బుధవారం నాడు -దేశంలో వివిధ రాష్ట్రాలలో పలు నియోజక వర్గాలలో పోటీ చేయవలసిన తమ పార్టీ అభ్యర్థుల జాబితానూ- 5వ విడతగా 49 మంది అభ్యర్థుల పేర్లతో విడుదల చేసింది. ఈ 5వ జాబితా విడుదలతో బి.జె. పి. మొత్తం 443 మంది తమ పార్టీ అభ్యర్థిత్వాలను ఖాయ పరిచినట్టు కాగలిగింది.

మంగళవారం అర్ధరాత్రి వరకు బి.జె.పి. కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశ చర్చలు జరిపింది. పార్టీ సీనియర్ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయిని ఎన్నికల కమిటీ అభ్యర్థిస్తూ ప్రారంభంలో ఆయన తీసుకున్న నిర్ణయాన్ని త్రోసిపుచ్చుతూ ఎన్నికల సమరంలో పాల్గొనవలసిందిగా కోరింది.

కేంద్ర ఎన్నికల కమిటీ నిర్ణయాన్ని అనుసరించి పార్టీ అధ్యక్షులు డాక్టర్ మురళీ మనోహర్ జోషి శ్రీ వాజ్‌పాయికి ఒక లేఖ వ్రాస్తూ కమిటీ నిర్ణయాన్ని గౌరవించమని తెలిపినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలియవచ్చింది. అంతే కాదు, పార్టీ అభ్యర్థనను శ్రీ వాజ్‌పాయి మన్నిస్తారని లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేస్తారని కూడా ఆయన ఆశాభావం వెలిబుచ్చినట్టు తెలిసింది. ఆయన కోరుకున్న సీటు ఆయనకు కేటాయించడం పట్ల పార్టీ ముందుకు వస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్‌లోని బల్‌రామ్‌పూర్ నియోజకవర్గం నుంచి శ్రీ వాజ్‌పాయి పోటీ చేయవచ్చునని తెలుస్తోంది. ఈ కారణంతోనే కాబోలు, ఈ నియోజకవర్గానికి తమ అభ్యర్థిగా ఎవరినీ పార్టీ ఇంతవరకు నిర్ణయించలేదు. బల్‌రామ్‌పూర్‌కు తోడు నైనితాల్, షహరాన్‌పూర్ మరియు రాయ్‌బరేలీ లోక్‌సభ నియోజకవర్గాలలో కూడా పార్టీ అభ్యర్థులు బుధవారం వరకు నిర్ణయించబడలేదు, వాటి విషయమై ఏ ఆలోచనా ఒక కొలిక్కి రాలేదనే చెప్పాలి.

బుధవారం నాడు విడుదల చేసిన జాబితాలో వివిధ రాష్ట్రాలలో ఎన్నికల బరిలో నిలబడనున్న తమ పార్టీ అభ్యర్థుల వివరాలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ నుండి 19 మంది, మహారాష్ట్ర నుండి 9 మంది, హర్యానా, అస్సాం రాష్ట్రాల నుండి ఐదేసి మంది, గుజరాత్, మధ్య రాష్ట్రం నుండి ముగ్గురేసి, బీహార్ నుండి ఇద్దరు, కర్నాటక, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల నుండి ఒక్కొక్కరు - అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.

నూతన ఆగమనాభిలాషులు

బుధవారం నాడు విడుదల చేసిన జాబితాలో కొత్తగా ఎన్నికల సమరంలో దూకబోతున్న నూతన అభ్యర్థులు కూడా వున్నారు. ఉత్తరప్రదేశ్‌లో పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థులలో కొంతమంది పూర్తిగా కొత్తవారే కనపడుతున్నారు. వీరిలో కొంతమంది కేవలం గత మాసంలోనే పార్టీలో జేరినవారు. విశ్వహిందూ పరిషత్ కార్యకర్త శ్రీ సచ్చిదానంద్ సాక్షి మథురా నుంచి ఎన్నికల పోటీలో నిలబడుతున్నారు. మేజర్ జనరల్ (రిటైర్డ్) భువన్ చంద్ ఖండూరి (ఈయన కే.శే. హెచ్.ఎన్. బహుగుణ మేనల్లుడు) గర్హ్వాల్ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి నిర్ణయించబడ్డారు. రద్దయిన లోక్‌సభలో వున్న సభ్యుడు శ్రీ మజేదార్ ప్రసాద్ తిరిగి రాబర్ట్స్ గంజ్ (రిజర్వుడు) సీటుకు రిపామినేట్ చేయబడ్డారు.

హర్యానా రాష్ట్రంలో పోటీ చేసే అభ్యర్థులను ఐదు మందిని ఈ జాబితా ధృవీకరించింది. హర్యానాలో చాలా కీలకమైన స్థానాలుగా ఎంచబడుతున్న హిస్సార్, భివానీ నియోజకవర్గాల అభ్యర్థులను కూడా ఎట్టకేలకు నిర్ణయించారు. ఇదే విధంగా బరోడ్రా, ఖిరా మరియు బనస్కాంధ (గుజరాత్ రాష్ట్రం) నియోజకవర్గాల అభ్యర్థులను, బీహార్ రాష్ట్రంలోని ఏకామర్తి నియోజకవర్గం అభ్యర్థిని అనేక తర్జనభర్జనలు జరిపి ఎట్టకేలకు నిర్ణయించారు.

ఈ అయిదవ విడత జాబితా విడుదల చేసే ముందు పార్టీలో రంగాప్రవేశం చేసిన మహానుభావులను పరిచయం చేసారు. మాజీ దౌత్యవేత్త అయిన శ్రీ బ్రజేష్ మిశ్రాను, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కుమారుడు శ్రీ డి.పి. మిశ్రాను పత్రికా విలేఖరులకు మనంగా పరిచయం చేసారు.

ఈ రోజున దేశాన్ని అలుముకుంటున్న భయానక సమస్యల తాకిడిని తట్టుకొని, సజావుగా పరిష్కరించి దేశ సమైక్యతను సాధించే ఒకే ఒక పార్టీగా భారతీయ జనతాపార్టీ గోచరిస్తున్నందువలనే తాము బి.జె.పి.లో చేరినట్లు శ్రీ బ్రజేష్‌మిశ్రా వల్లించారు. మరి మన భారతదేశ విదేశాంగ నీతిలో వున్న లోటుపాట్లు ఏమిటన్న ప్రశ్నకు సమాధానమిస్తూ మన ప్రభుత్వ విదేశీ వ్యవహారాల శాఖ తేజస్సును కోల్పోయిందని శెలవిచ్చారు. ఆయన కుటుంబం, వంశం, అంతా గతంలో కాంగ్రెసువాదులు. ఈ విషయమై ప్రస్తావిస్తే కాంగ్రెస్ అనేది ఇంకా ఎక్కడున్నదని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెసు సౌరభాన్ని కోల్పోయి, జనస్వాలు ఉడికిపోయి, దేశానికి ఏ విధంగానూ మార్గదర్శకత్వం నెరపే సామర్థ్యం లేనిదిగా తయారైందని విశ్లేషించారు.

ఇవన్నీ బాగానే వున్నాయిగాని, సివిల్ అధికారులు, పోలీసు అధికార వర్గాలలోని రిటైరయిన సీనియర్ ప్రభుత్వ ఉద్యోగులు బి.జె.పి.లో ఎందుకు చేరుతున్నారన్న ప్రశ్న (సందేహం) వస్తుంది. ఇందుకు ఆ పార్టీ ప్రతినిధులు జవాబిస్తూ- జాతీయ తాత్పర్తి సహజంగానే కలవారు బి.జె.పి. పట్ల ఆకర్షితమవడం సహజాతి సహజమని, బి.జె.పి. కొంగ్రొత్త సంవిధానంతో ఆశయ సాధనకు నడుం కట్టడంతో ఆ శక్తి సామర్థ్యాలు వుండడంతో, ఈ పరిణామం జరుగుతున్నదని పేర్కొన్నారు.

జిల్లాలో పెరుగుతున్న ఓటర్లు

(నిమ్మరాజు చలపతిరావు)

గుంటూరు, ఏప్రిల్ 26 : లోక్ సభ ఎన్నికల్లో ప్రతిసారి క్రమేణా ఓటర్లు పెరుగుతూ వస్తుండటంతో ఎన్నికల ఖర్చు కూడా నాలుగురెట్లు పెరుగుతూ వస్తోంది. అభ్యర్థులు పెట్టే ఖర్చు కూడా క్రమేణ లక్షల నుండి కోట్ల రూపాయలకు చేరుకుంటోంది.

గుంటూరు పార్లమెంట్‌లో 1952లో 3.65 లక్షల మంది ఓటర్లు ఉండగా, 70 శాతం పోలింగ్ జరిగింది. 4గురు పోటీ చేయగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రంగన్న ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ ఎస్.వి.ఎల్. 17 వేల మెజార్టీతో గెలిచారు. 1957లో 5.06 లక్షల మంది ఓటర్లు ఉండగా, 52.9 శాతం పోలింగ్ జరిగింది. ముక్కోణం పోటీలో శ్రీ కొత్త రఘురామయ్యకు (కాం) 59.1 శాతం ఓట్లు వచ్చాయి. 1962లో 5.16 లక్షల మంది ఓటర్లుండగా 71.5 శాతం ఓటింగ్ జరిగింది. చతుర్ముఖ పోటీలో శ్రీ రఘురామయ్య రెండోసారి 53.5 శాతం ఓట్లతో గెలిచారు. జనసంఘ్‌కు 7 శాతం వచ్చాయి. 1967లో 5.64 లక్షల మంది ఓటర్లుండగా 73.3 శాతం ఓటింగ్ జరిగింది. చతుర్ముఖ పోటీలో శ్రీ రఘురామయ్య మూడోసారి 59.3 శాతం ఓట్లతో గెలిచారు. 1971లో 6.30 లక్షల మంది ఓటర్లు ఉండగా, 67.3 శాతం ఓటింగ్ జరిగింది. శ్రీ రఘురామయ్య నాలుగోసారి 62.5 శాతం ఓట్లతో గెలవగా, జనసంఘ అభ్యర్థి శ్రీ యజ్ఞవారాయణకు, 16.6 శాతం, సి.పి.ఐ.కి 11.4 శాతం, సి.పి.ఎం.కు 7 శాతం ఎదురుగు ఇండిపెండెంట్లకు 2.05 శాతం ఓట్లు వచ్చాయి.

1977లో 7.90 లక్షల మంది ఓటర్లు ఉండగా, 65.7 శాతం ఓటింగ్ జరిగింది. శ్రీ రఘురామయ్య ఐదోసారి 57.4 శాతం ఓట్లతో గెలిచారు. 86 వేల ఓట్ల మెజార్టీ వచ్చింది. డాక్టర్ నదాశివరావు (జన)కు 40.5 శాతం, ఆరుగురు ఇండిపెండెంట్లకు రెండు శాతం ఓట్లు వచ్చాయి. 1980లో 8.42 లక్షల మంది ఓటర్లు ఉండగా, 53.4 శాతం ఓటింగ్ జరిగింది. ఆచార్యరంగా (కాం) 57.6 శాతం ఓట్లతో గెలిచారు. డాక్టర్ నదాశివరావు (జనతా-ఎస్) రు. 21.8 శాతం, శ్రీమతి కృష్ణకుమారి (జనతా)కి 17.7 శాతం, ముగ్గురు ఇండిపెండెంట్లకు 2.90 శాతం ఓట్లు వచ్చాయి.

1984లో 10 మంది పోటీ చేశారు. 8,96,232 మంది ఓటర్లున్నారు. ఆచార్యరంగా (కాం) తె.దే. అభ్యర్థి శ్రీ చంద్రశేఖరరావుపై 11 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు. 1989లో 11 లక్షల 22 వేల ఓటర్లుండగా, 7,65766 ఓట్లు పోలైనాయి. ఆరుగురు పోటీచేశారు. 52.83 శాతం ఓట్లతో ఆచార్యరంగా గెలిచారు. తె.దే. అభ్యర్థి ఎం.ఎస్.ఎస్.కు 44.34 శాతం ఓట్లు వచ్చాయి. మెజార్టీ 65,013 ఓట్లు. 1991 ఎన్నికల్లో గుంటూరులో 11,14,865 మంది ఓటర్లు ఉన్నారు.

తెనాలి పార్లమెంట్

తెనాలి పార్లమెంట్‌లో 1952లో 3.42 లక్షల మంది ఓటర్లుండగా, 76 శాతం ఓటింగ్ జరిగింది. ముక్కోణపు పోటీలో శ్రీ రఘురామయ్య 39.7 శాతం ఓట్లతో గెలిచారు. సి.పి.ఐ. అభ్యర్థి శ్రీ కొరిటాలకు 39.2 శాతం, కృషికార్ పార్టీకి 21.1 శాతం అంటే ప్రతిపక్షాలకు 60.3 శాతం ఓట్లు వచ్చాయి.

1957లో 4.10 లక్షల మంది ఓటర్లు ఉండగా, 59 శాతం ఓటింగ్ జరిగింది. ముఖాముఖి పోటీలో శ్రీ ఎన్.జి. రంగా (కాం) 55.2 శాతం ఓట్లతో గెలిచారు. శ్రీ వెంకటస్వామి (ఇండి) 44.8 శాతం ఓట్లు వచ్చాయి.

1962లో 4.80 లక్షల మంది ఓటర్లుండగా, 75.9 శాతం ఓటింగ్ జరిగింది. సి. పి.ఐ. అభ్యర్థి శ్రీ కొల్లా వెంకయ్య 40.3 శాతం ఓట్లతో గెలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎన్.వి.ఎల్. రావుకి 33.6 శాతం, స్వతంత్ర పార్టీకి 26.1 శాతం ఓట్లు వచ్చాయి.

1967, 71 ఎన్నికల్లో తెనాలి, గుంటూరు నియోజకవర్గంలో కలిసింది.

1977 పార్లమెంట్ ఎన్నికల్లో తెనాలి నియోజకవర్గ పరిధిలో 6.10 లక్షల మంది ఓటర్లు ఉండగా, 68 శాతం ఓటింగ్ జరిగింది. చతుర్ముఖ పోటీలో శ్రీ మేడూరి నాగేశ్వరరావు (కాం) 55.8 శాతం ఓట్లతో గెలిచారు. శ్రీ గుంటూరు బావనయ్య (సి.పి.ఎం.)కు 42.5 శాతం, ఇండిపెండెంట్లు ఇద్దరికి 1.6 శాతం ఓట్లు వచ్చాయి.

1980లో 7.05 లక్షల మంది ఓటర్లుండగా, 63.8 శాతం పోలింగ్ జరిగింది. శ్రీ మేడూరి నాగేశ్వరరావు (కాంగ్రెస్) రెండోసారి 48.6 శాతం ఓట్లతో గెలిచారు. శ్రీ ఎల్. బి. గంగాధరరావు (సి.పి.ఎం.)కు 32.7 శాతం, జనతా అభ్యర్థికి 15.1 శాతం, ముగ్గురు ఇండిపెండెంట్లకు 3.5 శాతం ఓట్లు వచ్చాయి.

1984లో 7,31,629 మంది ఓటర్లు ఉండగా, 70-9 శాతం ఓటింగ్ జరిగింది. తె.దే. అభ్యర్థి శ్రీ వెంకటరత్నం 10, 438 ఓట్ల మెజార్టీతో 50.3 శాతం ఓట్లతో గెలిచారు. సింగం బసవపున్నయ్య (కాం)కు 48.2 శాతం ఓట్లు వచ్చాయి. ఆరుగు ఇండిపెండెంట్లకు 1.6 శాతం ఓట్లు వచ్చాయి.

1989 ఎన్నికల్లో 8,00,180 ఓటర్లుండగా, 6,46,331 ఓట్లు పోల్ అయ్యాయి. శ్రీ సింగం బసవపున్నయ్య (కాం) 64,188 ఓట్ల మెజార్టీతో గెలిచారు. తె.దే. అభ్యర్థి శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుకి 2,80,962 ఓట్లు వచ్చాయి. ఇతరులకు 6,083 ఓట్లు వచ్చాయి.

1991 ఎన్నికల్లో 8,89,711 మంది ఓటింగ్‌లో పాల్గొననున్నారు. వారిలో 4,48 ,498 మంది పురుషులు 4,41,213 మంది స్త్రీలు ఉన్నారు.

కర్నాటకలో సమాజవాది జనతాపార్టీతో జనతాదళ్ పొత్తు

రాజకీయ రంగంలో శాశ్వతమైన విరోధాలుగాని, మిత్రత్వాలుగాని ఉండవని అంటారు. ఎన్నికల సమయంలో అయితే-రోజుల తేడాలోనే ఏళ్ళ తరబడివున్న శత్రుత్వాలు మిత్ర సంబంధాలుగా మారిపోతుండటం సహజాతి సహజం. సమాజవాది జనతా పార్టీ అంటేనే అసహ్యించుకునే జనతాపార్టీలో గత మూడు నాలుగురోజులలోనే విపరీతమైన మార్పు వచ్చింది. గురువారం నాడు జనతాపార్టీ వారు ఒక పత్రికా ప్రకటన చేస్తూ కర్నాటక రాష్ట్రంలో తాము సమాజవాది జనతా పార్టీతో సీట్ల సర్దుబాటు చేసుకున్నట్లు తెలిపారు.

కర్నాటక రాష్ట్ర పార్టీ కమిటీ రాష్ట్రంలో రాజకీయ శక్తుల విలక్షణమైన సమతూకమునకు సంబంధించిన అంశంపై ఆలోచించి శ్రీ దేవగౌడ మరియు అతని మిత్రులతో పరిమితమైన సీట్ల సర్దుబాటు చేసుకున్నదని పార్టీ నాయకుడు శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి పత్రికా విలేఖరులతో చెప్పారు. ఈ మహానుభావుడే గత వారంలో తమ పార్టీ ఏవిధంగానూ సమాజవాది జనతా పార్టీతో బేరసారాలు కుదుర్చుకోబోదని కుండ బద్దలు కొట్టినట్టు చెప్పివున్నారు.

గురువారంనాడు జనతాదళ్ కర్నాటక రాష్ట్రంలో 28 లోక్‌సభా స్థానాలలోను 16 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసి ఆ జాబితాను ప్రకటించింది. అయితే, మరి కొన్ని సీట్లకు పోటీ చేయడానికే నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. శుక్రవారం నాటికి ప్రకటించడం, నామినేషన్లు దాఖలు చేయడం ఒకేసారి జరగవచ్చు. జనతాదళ్ బెంగుళూరు (ఉత్తరం) నియోజకవర్గంలో పోటీ చేయనున్నదని శ్రీ రెడ్డి ప్రకటించారే గాని అభ్యర్థి పేరు తెల్పలేదు. కోలార్ (ఎస్.సి.) స్థానం 'దళిత్ సేన' కు అప్పగించారు. వామ పక్షాలతో కూడా కొన్ని సర్దుబాట్లు వున్నాయి. అయితే ఈ వివరాలన్నీ బహిరంగపరచడానికి పార్టీ సుముఖతగా లేదని తెలియవస్తోంది. కర్నాటక రాష్ట్రంలో జనతాదళ్, దాని మిత్రపక్షాలు ఎన్నెన్ని స్థానాలలో పోటీ చేయనున్నదీ తెలిపారేగాని సమాజవాది జనతా పార్టీతో సీట్ల సర్దుబాటు విషయమై ఒక స్పష్టత కనిపించడంలేదు.

జనతాదళ్ సీనియర్ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే బాగల్‌కోట్‌నుంచి పోటీ చేస్తున్నట్లు విదితమే. జనతాదళ్ అధ్యక్షులు శ్రీ ఎస్.ఆర్. బొమ్మయ్ పోటీ చేయడంలేదు. జనతాదళ్ పార్టీ కర్నాటక విభాగం శ్రీ బొమ్మయ్‌కి ఇష్టామసారం పోటీ చేయడానికై మూడు స్థానాలను సూచించారు. ధార్వార్ (ఉత్తరం), ధార్వార్ (దక్షిణం), మరియు దావణగేరె- ఈ మూడు నియోజకవర్గాలను శ్రీ బొమ్మయ్ ఛాయిస్‌కే వదిలివేయబడినాయి. అయితే పార్టీ అధ్యక్షుడైన ఈయన పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ అభ్యర్థనల ప్రకారం దేశం యావత్తూ పార్టీ ప్రచారానికి పర్యటించడానికై పోటీకి సిద్ధపడటం విషయమై విభేదించారు. పార్టీ రాష్ట్ర విభాగం వారి కోర్కెను తిరస్కరించారు.

ఉత్తరప్రదేశ్ నుంచి 21 మంది అభ్యర్థుల పేర్లను బుధవారంనాడు ప్రకటించడంతో ఆ సంఖ్య 57కి పెరిగింది. మరో 20 స్థానాలకు పోటీ చేయనున్నట్లు శ్రీ రెడ్డి తెలిపారు. మాజీ కాంగ్రెస్‌వాది, కేంద్రమంత్రి అయిన శ్రీ చంద్రజిత్ యాదవ్ అజమ్‌గర్ నియోజకవర్గం నుండి పోటీ చేయబోతున్నారు.

పశ్చిమ బెంగాల్ నుండి జనతాదళ్ రెండు స్థానాలలో పోటీ చేస్తున్నది. కలకత్తా ఉత్తరాన్నం, కలకత్తా వాయవ్య నియోజకవర్గాలలో తన అభ్యర్థులను నియమించింది. వారిలో ఒకరు- ప్రఖ్యాత విద్యావేత్త, మొరార్జీ దేశాయ్‌కు వున్న జనతాపార్టీ ప్రభుత్వంలో విద్యాశాఖా మంత్రి అయిన డాక్టర్ ప్రతాప చంద్రచందర్. పశ్చిమ బెంగాల్ శాసనసభా ఎన్నికలలో పోటీ చేస్తున్న తమ ఎనిమిదిమంది అభ్యర్థుల పేర్లను కూడా ఖరారు చేసి జనతాదళ్ ఒక ప్రకటన విడుదల చేసింది.

కేరళలో ఎన్నికలరంగంసిద్ధం

తిరువనంతపురం , ఏప్రిల్ 26: కేరళలో వామపక్ష ఐక్యసంఘటన (ఎల్.డి.ఎఫ్). ఐక్య ప్రజాస్వామిక సంఘటన (యుడిఎఫ్) బి.జె.పి.లు లోక్‌సభకు తమ అభ్యర్థుల జాబితాలను ప్రకటించడంతో ఆ రాష్ట్రంలో ఎన్నికల సన్నివేశం తేటతెల్లమైంది.

1984, 1989 ఎన్నికల్లో కేవలం మూడు సీట్లు గెలుపొందిన ఎల్.డి.ఎఫ్ ఈసారి పదుల సంఖ్యలో సీట్లు గెలుపొందాలనేది ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. గత ఎన్నికల్లో యు.డి.ఎఫ్. 17సీట్లు గెలుపొందింది. ఈసారి కూడా అంతే దక్కించుకోడానికి అది ప్రయత్నిస్తోంది. అయితే తమ సీట్లు సంఖ్యను ఇంకా పెంచుకోవచ్చునే ఆశ కొందరికి వుంది. 1989 ఎన్నికల్లో సి.పి.ఎమ్. కేవలం రెండుసేల మెజారిటీతో గెలుపొందిన పాలక్కాడ్, కాసరగోడ్ సీట్లను పొందవచ్చుని కాంగ్రెస్(ఐ) భావిస్తోంది.

కాసరగోడ్‌లో కాంగ్రెస్(ఐ) అభ్యర్థి కాంగ్రెస్(ఐ) విద్యార్థి సంఘం కె.ఎస్.యు (ఐ) అధ్యక్షుడు కె.సి.వేణుగోపాల్. అయన సి.పి.ఎమ్. అభ్యర్థి రామణ్ణరాయ్‌పై పోటీ చేస్తారు. 1989లో రామణ్ణరాయ్ 1531 ఓట్ల తేడాతో కాంగ్రెస్(ఐ) అభ్యర్థి శ్రీ ఐ. రామరాయ్‌ని ఓడించారు. ఆ ఎన్నికల్లో బి.జె.పి. అభ్యర్థికి 69,305 ఓట్లు పడ్డాయి. 1984 ఎన్నికల్లో రామరాయ్ రామణ్ణరాయ్‌పై 14 వేల వోట్ల తేడాతో ఓడించారు.

పాలక్కాడ్‌లో పోటీ ప్రధానంగా ఎ.విజయరాఘవన్ (సి.పి.ఎమ్.), వి.ఎస్ విజయరాఘవన్ (కాంగ్రెస్-ఐ)ల మధ్య జరుగుతోంది. 1980, 1984 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందగా 1989లో సి.పి.ఎమ్. అభ్యర్థి గెలుపొందాడు. బి.జె.పి.కి 27,152 ఓట్లు పడ్డాయి.

కొద్ది ఓట్ల తేడా వచ్చిన మరో స్థానం విరాయిన్‌కిజు అక్కడ పోటీ సుశీల గోపాలన్ (సిపి.ఎమ్.), తాలెక్కున్నిల్ బషర్ (కాంగ్రెస్-ఐ)లకి మధ్య జరిగింది. 1984లో బషీర్ గెలుపొందగా 1989లో శ్రీమతి గోపాలన్ గెలుపొందారు.

త్రిచూర్‌లో కూడా గట్టిపోటీ జరిగింది. 1984 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎంలోని కేవలం 51,126 ఓట్ల తేడాతో సి.పి.ఐ. అభ్యర్థిని ఓడించారు. 1989లో ఆయన ఆ సీటును సిపిఐ. అభ్యర్థి ప్రొఫెసర్ మీనాక్షి ధంపన్‌కి 6513 ఓట్లతేడాతో వదులుకోవాల్సి వచ్చింది. ఈసారి కాంగ్రెస్(ఐ) తరపున పి.సి. థామ్కో, సి.పి.ఐ. తరపున కె.పి. రాజేంద్రన్ పోటీ చేస్తున్నారు.

వడకరలో కూడా గత ఎన్నికల్లో గట్టి పోటీ జరిగి కాంగ్రెస్(ఐ) అభ్యర్థి కె.పి.ఉన్నికృష్ణన్ గెలుపొందారు. ఈసారి ఉన్నికృష్ణన్‌కి వ్యతిరేకంగా కాంగ్రెస్(ఐ)కి ముస్లిమ్ లీగ్‌ల ప్రముఖ న్యాయవాది పి. రత్నాసింగ్‌ను నిలబెట్టారు. ఈసారి రాష్ట్రంలో జనతాదళ్ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తోంది. మావేలికర నియోజకవర్గంలో దళ్ అభ్యర్థి దంపన్‌దామన్, కోజీకోడ్‌లో ఎమ్.పి. వీరేంద్ర కుమారులు పోటీ చేస్తున్నారు. కోజీకోడ్‌లో వీరేంద్రకుమార్ కె. కరుణాకరన్ కుమారుడు ముగుళీధరన్‌పై పోటీ చేస్తారు.



లోక్‌సభలో

కాంగ్రెస్ స్థానాలు

ఆరోహణ

అవరోహణ

1977 ఎన్నికల సమయం వదిలేస్తే లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీయే అన్ని ఎన్నికలలోనూ అత్యధిక స్థానాలు కైవశం చేసుకున్న పార్టీ అన్నది తెలిసిన విషయమే.

1952లో కాంగ్రెస్‌కు లోక్‌సభలో 364 మంది సభ్యులు ఉండేవారు. 1957లో ఆ సంఖ్య 371కి పెరిగి, 1962 నాటికి 361కి తగ్గింది.

1967లో కాంగ్రెస్‌లో చీలిక వచ్చాక కాంగ్రెస్ (ఐ) అన్ని పార్టీలకన్నా అత్యధిక స్థానాల ప్రతిపత్తి మాత్రం నిలుపుకుని 283 స్థానాలకు తగ్గింది. మరలా 1971లో బంగ్లాదేశం యుద్ధం తరువాత కాంగ్రెస్ (ఐ) 352 స్థానాలకు చేరుకోగలిగింది. అయితే 'ఎమర్జెన్సీ' దెబ్బతో 1977 నాటికి అది 154 స్థానాలకు జారిపోయి, అధికారం కోల్పోయింది.

అయితే జనతా ప్రభుత్వం కుక్కచింపిన విస్తరి చందాన అయ్యాక 1980 ఎన్నికలలో అది మళ్ళీ 353 స్థానాలను గెలుచుకుని కేంద్రంలో అధికారం సంపాదించుకోగలిగింది.

శ్రీమతి ఇందిరాగాంధి హత్య అనంతరం 1984లో జరిగిన మధ్యంతర ఎన్నికలలో ఈ అంకెను 415 స్థానాలకు పెంచుకుని కాంగ్రెస్ (ఐ) లోక్‌సభలో రికార్డు సృష్టించింది. అయితే 1989 ఎన్నికలలో పూర్వప్రతిష్ఠనూ, స్థానాలనూ కోల్పోయి అది 196 స్థానాలకు దిగజారిపోయింది. అధికారాన్నీ పోగొట్టుకుంది. అయినా లోక్‌సభలో అత్య

ఒరులేయవి యొనరించిన నరవర యుపకారము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయుకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

ఎరవు నగలు!

ఎన్నికలొచ్చేసరికి ఎక్కడెక్కడున్న ఘన చరిత్రులందరూ రాజకీయ రంగప్రవేశం చేయడం అనవాయితీ అయిపోయింది. ఇతరేతర రంగాలలో లబ్ధప్రతిష్ఠులైన వారిని పిలిచి పీటవేసి పోటీ చేయించే పద్ధతికి పార్టీలు అలవాటు పడిపోయాయి. నిశితంగా పరిశీలిస్తే ఆయా పార్టీలకు స్వయం ప్రకాశం లేకనే, తమ వలుకు బడిమీద తమకు నమ్మకంలేకనే ఇటువంటి పద్ధతులు చేపడుతున్నాయనిపిస్తుంది.

'సామాన్య కార్యకర్త సైతం మా పార్టీ అధ్యక్షుడు కాగలుగుతాడు' అని చెప్పుకున్న భారతీయ జనతాపార్టీ కూడా సినిమా నటుల్ని, టీవీ నటనటీమణులను ఆశ్రయించక తప్పలేదు. కాంగ్రెస్ పార్టీ గురించి ప్రత్యేకించి చెప్పనవసరమే లేదు. సినిమా వేషగాళ్ల పార్టీ అని 'తెలుగుదేశం'ను ఎద్దేవా చేసిన కాంగ్రెస్ పార్టీ నటుశేఖరులను, నటకంఠీరవాలను ఏరితెచ్చి తన అభ్యర్థులుగా నిలబెడుతున్నది. ఈ పార్టీ గత ఎన్నికలలోనే 'తారా' పథంలోని చక్కదనాల చుక్కలన్నింటినీ తెచ్చి తన జాబితాలో పొదిగింది. ఈసారి కూడా మన రాష్ట్రంలో కాంగ్రెస్ సినీ సమ్మోహనాస్త్రాలను దండిగానే సంధించింది. ఇప్పటికే వెల్లడైన కాంగ్రెస్ జాబితాలో ఒక నటమణి, ఇద్దరు అగ్రనటులు ఉన్నారు. సినిమాలో వేషం సంపాదించడానికి నానాపాట్లు, అగచాట్లు పడవలసి వస్తుంది గాని సినీ నటీనటులకు రాజకీయ పార్టీలలో సమున్నత స్థానాలు సునాయసంగానే లభిస్తున్నాయి. పార్టీ జెండా భుజాన వేసుకొని దశాబ్దాల తరబడి దాని అభ్యున్నతికి పాటుపడిన కార్యకర్తలు నిచ్చెనమెట్లుగానే మిగిలిపోతున్నారు. మెట్లెక్కి శిఖారారోహణ చేసే అదృష్టం మాత్రం అనాయస జీవులదే. విచిత్రమేమిటంటే ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ సినీగ్లామర్‌ను ఆశ్రయించగా సినీనటుడి పార్టీ అయిన 'తెలుగుదేశం' మాత్రం నటీనటులకు టిక్కెట్ల సంతర్పణ చేయలేదు.

ఒక్క సినిమా రంగం నుంచే కాదు, వ్యాపార రంగం నుంచి, ఉన్నత అధికార వర్గం నుంచి ఎందరో ప్రముఖులు సరాసరి పార్టీ టిక్కెట్లనే హస్తగతం చేసుకొని రాజకీయ రంగంలో సద్యఃప్రాబల్యాన్ని గడిస్తున్నారు. పార్లమెంటు సభ్యత్వాలను, అసెంబ్లీ సభ్యత్వాలను అవలీలగా దొరకబుచ్చుకుంటున్నారు.

'ఎ' క్లాస్ కాంట్రాక్టర్లు, మద్యమాంసాది వ్యాపార సమ్రాట్టులు, ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. వంటి ఉన్నత పదవీ భోగభాగ్యాల నుభవించిన వారు సడన్‌గా పార్టీలలోచేరి అధికార మణిమకుటధారులౌతున్నారు.

గత ఎన్నికలలోను, అంతకుముందు కాంగ్రెస్ పార్టీ ఉత్తరాదిలో కూడా అమితాబ్‌బచన్, సునీల్‌దత్ వంటి నటదిగ్గజాలను, అరుణ్‌గోవిల్ వంటి బుల్లితెర దొరలను ఎరవు తెచ్చుకున్నది. ఇప్పుడు భారతీయ జనతాపార్టీ అందుకు సమకట్టింది. టీవీ రామాయణంలో సీత పాత్రధారి దీపిక, రావణబ్రహ్మ వేషధారి త్రివేది, బెంగాలీ నటుడు విక్టర్‌బెనర్జీ ప్రభృతులను బోఫోర్స్ అవినీతి బండారాన్ని రచ్చకీడ్చిన మాజీ సి.ఏ.జి. చతుర్వేది తదితరులను పార్టీలో చేర్చుకొని పోటీకి నిలబెట్టింది. ఇలాగే స్థానికంగా ప్రజలను అదలించి బెదరించి అదుపాజ్ఞలలో తివ్వుకోగలిగే గూండాలను, బందిపోట్లను కూడా వివిధ పార్టీలు చేరబిలిచి అక్కున చేర్చుకుంటున్నాయని వార్తలు చెబుతున్నాయి. వోటర్లకు పీకలదాకా మద్యం పోసి మత్తులో ముంచగలిగే వారిని, డబ్బు రెండు చేతులా మంచి నీళ్లప్రాయంగా కుమ్మరించగలిగే వారిని పార్టీలలో చేర్చుకొని పోటీ చేయిస్తున్నారు. ఇదంతా ఏమి చెబుతున్నది? మన రాజకీయ పార్టీలు నిరంతరం ప్రజలలో తిరిగి, ప్రజలనుంచే కార్యకర్తలను, నాయకులను ఎంచుకొనే క్రమశిక్షణాయుత మనుగడకు స్వస్తి చెప్పి అప్పటికప్పుడు వోట్లు కొల్లగొట్టుకునే ప్రక్రియలను అలవర్చుకుంటున్నాయి. దీనివల్ల రాజకీయాలలో పైకిరావడానికి ఆయా పార్టీలలో చేరి వాటి విధానాలు, కార్యక్రమాల అమలుకు పాటుపడి పార్టీనే వలో తలమునకలు కానవసరం లేదని రూఢి అవుతున్నది. ఇతరత్రా డబ్బు, పలుకుబడి, ప్రాచుర్యం సంపాదించి వైస్థాయిలో పార్టీ నాయకత్వం దృష్టిని ఆకర్షిస్తే సరిపోతుందనే అభిప్రాయం గట్టిపడుతున్నది. కింది నుంచి పైకి వెళ్లడం దుస్సాధ్యమని తేలిపోతున్నది.

ఎండనక, వాననక, పగలనక, రేయనక పార్టీ జెండా పట్టుకొని సభలకూ, సమావేశాలకు కుర్చీలు, బల్లలు మోసి, మైకులు బిగించి ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు పెట్టుకొని పార్టీ అభ్యున్నతికోసం కింది స్థాయిలో నిరంతరం శ్రమించే కార్యకర్తకు మాత్రం పార్టీ టిక్కెట్టు పరమపదం ఎన్నడూ అందదు. అందుకోవాలని ప్రయత్నిస్తే పాముపోట్లో పడటం ఖాయం. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ఎదిగి వచ్చి ఎమ్మెల్యే, ఎంపీ అయినట్టు ఒకరో ఇద్దరో కనుపించినా వారు కూడా కేవలం పార్టీకి సేవచేయడం ద్వారా గాక ఇతరేతర ప్రజ్ఞాపాటవాల మూలంగా వైకి వచ్చినవారు అయి ఉంటారు.

కార్యకర్తలు సొంత సొమ్ములు వంటివారు. ఇతర రంగాలలో కీర్తి, డబ్బు గడించి ఎన్నికల వేళ వచ్చి పార్టీ టిక్కెట్లు చేజిక్కించుకునేవారు ఎరవునగల వంటివారు. సొంత నగలు చేయించుకోనవసరం లేకుండా ఎరవు నగలతో వరువు వెంచుకొనే పద్ధతి తాత్కాలికంగా లాభిస్తుందేమోగాని పార్టీలకిది శాశ్వత బలాన్ని, యశస్సునూ సమకూర్చేది కాదు. ఎరవు సొమ్ము వరువుకు చేటు. పునాదిరాళ్ల వంటి కార్యకర్తలను విస్మరించడం పుష్టికరంకాదు. ఒక నాటికి చిత్తశుద్ధితో పార్టీకోసం పని చేసే వారే లేకుండా పోతారు. అంతా వ్యాపారాత్మకం అయిపోతుంది. కార్యకర్తలను కూడా అదనుకు డబ్బిచ్చి కొనుక్కోవలసి వస్తుంది.

ఎన్నికల ప్రణాళికల్లో ఏదీ మన 'విదేశాంగ విధానం'?

ఎన్నికలు సమీపించాయి. నామినేషన్లపర్వం కూడా రాదాపు ముగిసింది. వివిధ రాజకీయ పార్టీల మేనిఫెస్టోలు అటూ ఇటూగా కాస్త ఆలస్యంగానైనా వెలువడ్డాయి. ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు అయిన ఎన్నికలలో విజయం తైవసం చేసుకునేందుకు ఎన్నెన్నో వాగ్దానాల పరంపరను పలు రాజకీయ పక్షాల మేనిఫెస్టోలు వర్షించాయి. అయితే అదేమి విచిత్రమోగాని ఏ ఒక్క రాజకీయపక్షమూ విదేశీ వ్యవహారాల ఊసే ఎత్తలేదు. మేనిఫెస్టోలలో కూడా ఏ ఒక్క పార్టీ మన దేశ విదేశాంగ విధానం గూర్చి పల్లెత్తు మాట అనలేదు.

భారత దౌత్య నీతి ఇటీవలి కాలంలో ఎంతటి క్షోభకు గురయిందో, ఎన్ని చిక్కుల్లో పడిందో దేశంలోని ఆలోచనాపరులందరికీ తెలుసు. తెలియనిదల్లా ఓట్ల బ్యాంకు మినహాయించి మరేమీ గోచరించని రాజకీయవాదులకే. జాతీయస్థాయి గుర్తింపుగల రాజకీయపక్షాలు సైతం తమ మేనిఫెస్టోలలో 'విదేశాంగ విధానం' గూర్చి తమ అమూల్య అభిప్రాయాలు, లక్ష్యాలు వివరించలేకపోవడం; విస్మరించడంమీదు మిక్కిలి గర్హనీయమని చెప్పక తప్పదు.

దేశమంతటా పదవ సాధారణ (మధ్యంతర) ఎన్నికలు జరుగబోతుండగా జాతీయరంగంలో విభిన్న వైఖరుల కారుమబ్బులు దట్టంగా అలుముకుంటున్నాయి. ఈరోజున అర్ధంతరంగా సంభవించిన ఎన్నికల సందర్భంలో దేశంలోని ప్రజాతంత్ర వ్యవస్థ పలు జటిల ప్రశ్నలను ఎదుర్కొంటున్నది. గత నాలుగైదేళ్ళనుంచి మన దేశ విదేశీ వ్యవహారాలు ఘోరంగా దెబ్బతిన్నాయి. సేవధ్యంలో కొన్ని అంశాలను స్పర్శించవలసివున్నదీసందర్భంలో.

విదేశాంగశాఖ వైఖరికి, మన ప్రభుత్వనేతల వైఖరి అనేక సందర్భాలలో భిన్నంగా వుంది. భారత - చైనా సరిహద్దు వివాదాన్ని రాజకీయ పరిధినుంచి బయటికి తీసినట్లయితే ఇప్పటి పరిస్థితి నిర్జీవంగా నిష్ప్రయోజనకరంగా. ప్రమాదకరంగా ఉందని అందరూ అంగీకరిస్తారు. పార్టీలకు అతీతమైన ఒక విధానాన్ని పాలకపక్షం, ప్రతిపక్షాలు కలసి ఎన్నడో రూపొందించవలసింది. నాడు ప్రధానమంత్రిగావున్న చౌ ఎన్ లై 1960లో మన దేశం వచ్చినప్పుడు నెహ్రూ ఈ పనిచేసి ఆచరణయోగ్యమైన పరిష్కారాన్ని సూచించినట్లయితే అధికారులు అల్లిన సాంకేతిక అంశాల తప్పుడు విషయాల సాలెగూడును కాంగ్రెసేతర పార్టీల వారూ గుర్తించగలిగేవారు. ఆక్రమించిన ప్రతి అంగుళం భూమిని వదిలిపెట్టేవరకు చైనాతో రాజీపడరాదని పార్లమెంటు చేసిన ఏకగ్రీవ తీర్మానానికి విరుద్ధంగా జనతా ప్రభుత్వం వ్యవహరించినట్లయితే ప్రజలవద్దకు వెళ్లగలనని అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న శ్రీమతి ఇందిరాగాంధీ బెదిరించారు కూడా.

ఇరవైఏడేళ్లనుంచి మనదేశం, చైనాదేశం మధ్య సరిహద్దు వివాదం కొనసాగుతున్నది. ఇచ్చిపుచ్చుకొనే వైఖరితో ఒక పరిష్కారం కుదిరినట్లయితే దేశంలోని సామాన్య ప్రజలు ఆగ్రహించకపోవచ్చు. రాజకీయపక్షాలు స్వలాభంకోసం రెచ్చగొట్టకపోతే సరిహద్దుల సర్దుబాటు గురించి ప్రభుత్వం చర్చింటవచ్చు ప్రభుత్వం ఇటువంటి చర్చలు జరపాలంటే పార్టీలకు అతీతమైన విధానం రూపొందాలి. సంప్రదింపుల ద్వారా ఇచ్చిపుచ్చుకునే రాజీ ధోరణితో సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోవాలని చైనా విదేశాంగమంత్రి 1988, మే 31న ఐక్యరాజ్యసమితిలో భారతీయ విదేశాంగశాఖ సహాయమంత్రి నట్వర్‌సింగ్‌తో అన్నారు.

సరిహద్దులో తిరిగి ఘర్షణలు జరిగితే ఉభయపక్షాలకు తీవ్ర నష్టం తప్పదని భారత, చైనా దేశాలూ రెండూ గుర్తిస్తున్నాయనడంలో సందేహంలేదు. శాంతియుత ప్రయత్నాల పరిధిలో సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి అవసరమైన మార్గదర్శక సూత్రాలకు చర్చలు జరిపి, చర్చలకు స్పష్టమైన రూపం ఏర్పడవలసివుంది. వీలయినంతవరకు రక్షణవ్యయభారాన్ని తగ్గించుకోవడం ప్రధాన లక్ష్యం కావాలి. రక్షణ వ్యయం అధికమవుతున్నందువల్ల దేశాభివృద్ధి కుంటుపడుతున్నది. చైనాతో ఏమాత్రం సర్దుబాటు కుదిరినా పాకిస్తాన్‌తో రాజీ సులభమవుతుంది. అప్పుడు ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు భారీ మొత్తాలను కేటాయించడం సాధ్యమవుతుంది.

చెప్పుకోవడానికి ప్రపంచంలోకెల్లా పెద్ద ప్రజాస్వామ్యాలైనా కీలకమైన అన్ని అంశాల్లోనూ భారత్, అమెరికాలది ప్రతి ద్వంద్వ స్వభావం కలవే! విద్య, సంస్కృతి తదితర రంగాలలో ప్రభుత్వపరంగా, ప్రజలకూ ప్రజలకూ నడుమ సహకార సంబంధాలకు లోపంలేదు. కానీ అతి ముఖ్యమైన వైదేశిక విధానాలలో, రక్షణ వ్యూహాలలో రెండు దేశాల దృక్కోణాలూ ఎక్కడా ముడిపడటంలేదు. ద్వైపాక్షిక సంబంధాలేమాత్రం మెరుగుగాలేవు. పరస్పర సుహృద్భావం అంతంతమాత్రం కావడానికి బలమైన చారిత్రక కారణాలు లేకపోలేదు.

మాస్కోను సైనికంగా సాధించి, ప్రపంచ ప్రాబల్యాన్ని నిలబెట్టుకోవాలన్న రణోత్సాహంతో అమెరికా కట్టిన మిలటరీ కూటమిలో ప్రవేశించడానికి మనదేశం ఏమాత్రం ఇష్టపడలేదు. పాస్తినాపురం నిబద్ధమైన అలీన విధానంమీద అమెరికాకు విశ్వాసం లేనేలేదు. ద్వైపాక్షిక సంబంధాలలో కలతలు ఆదినుంచీ వున్నవే అయినా పాకిస్తాన్‌తో అనుబంధం పెంచుకొని చైనాకు చేరువైననాడు మరీ ముదిరాయి. బంగ్లాదేశ్ విమోచన కాలంలో పాకిస్తాన్‌వైపు వాషింగ్టన్ మొగ్గు చూపడంతో విభేదాలు మరింతగా విషమించాయి. అంతేకాదు మనదేశం సోవియట్ రష్యా పక్షమేనన్న అనుమానం ఇండో సోవియట్ మైత్రి ఒంధంతో బలపడింది. అయితే ప్రతికూల ధోరణి ప్రదర్శిస్తోందని అగ్ర రాజ్యాలతో సదవగాహన కృషిని విడనాడటానికి ఏవిధంగానూ వీలులేదు.

ఇక మన పొరుగు దేశమైన పాకిస్తాన్ వైపు చూస్తే మరింత క్లిష్టమైన వాతావరణంవుంది. సైనిక నియంతృత్వం తొలగి ప్రజాస్వామిక పవనాలు వీయడంతో ఈ ఉభయ దేశాల నడుమ అనర్థకపు ఉద్రిక్తతలు తొలగి ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడతాయన్న ఆశ అడియాశ అయింది. సియాచిన్ సమస్యను ఒక కొలిక్కి తేవడానికి, సరిహద్దుల్లో ఉమ్మడి భద్రతా చర్యల ద్వారా మాదక ద్రవ్యాల స్మగ్లింగ్‌ను, టెర్రరిస్టుల రాకపోకలను అదుపు చేయడానికి బేనజీర్ భుట్టో ప్రయత్నాలన్నీ పాకిస్తాన్‌లోనే చెడిసికొట్టాయి. కాశ్మీర్ లోయలో కల్లోలం రెచ్చగొట్టవద్దన్న హితవులు ఏవీ పాకిస్తాన్ నేతల చెవికెక్కలేదు. తమ ఆంతరంగిక వ్యవహారాలలో తలదూర్చి సరిహద్దు రాష్ట్రంలో అరాజక శక్తులను ఎగదోయడం మానాలని మన నాయకులు చెప్పిన అనునయ వాక్యాలన్నీ గాలికి కొట్టుకుపోయాయి. మనదేశంలో సమగ్ర భాగమైన కాశ్మీర్ పరిస్థితిని పాకిస్తాన్ పార్లమెంటు చర్చించడమంటే ఎంతటి అనుచితవాక్యమో! ఆత్మగౌరవంవున్న ఏ జాతీ సహించజాలని ఈ దుస్సాహసం ద్వైపాక్షిక సంబంధాలకు చేటు. 1972 సిమ్లా ఒప్పందం స్ఫూర్తికి తీరని కళంకం.

[నిత్యకర పరిస్థితులలో వికటిస్తున్న మన విదేశీ వ్యవహారాలు శ్రీలంక విషయమై, ఇటీవలి గల్ఫ్ సంక్షోభ సందర్భమై ఏవిధంగా దిగజారినాయో రేపటి సంచికలో పరిశీలన జరుగుతుంది.]

- శ్రీవాసవ్య

జనఘోష

బస్ షెల్టర్ అత్యావశ్యకత !

విజయవాడ గవర్నరుపేట లెనిన్ సెంటర్‌నందు బస్‌షెల్టరు లేక ప్రజలకు ఇబ్బందిగా ఉంది. లెనిన్ సెంటర్‌నందు బస్‌షెల్టర్ లేక విపరితమైన ఎండలో గంటలకొద్దీ నిలబడి చివరకు ఏ బస్సు ఎక్కడ ఆగుతుందో తెలియక, తాము ఎక్కాల్సిన బస్సు నెంబరు గుర్తించి ఎక్కుదామనుకునేలోపున బస్సులయలుదేరి వెళ్లిపోవటం, మరల బస్సుకోసం ఎండలో నిలబడటం చాలా బాధాకరంగావుంది. కనుక సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని, ఏ బస్సు ఎక్కడ ఆగాలో సూచన తెలిసే విధంగా బస్ షెల్టర్ తప్పక వెంటనే ఏర్పాటు చేయాలి. బ్రిడ్జి దగ్గర నుండి ఉడా ఆఫీసు దాకా ఆగే బస్సులలో ఏ ఏ బస్సుకు ఎక్కడ నిలబడాలో తెలియక తికమక పడుతూ వుంటే , ప్రైవేట్ బస్సులకు, ప్రభుత్వ బస్సులకు పోటీలో , వృద్ధులు, ఆడవారు అధిక శాతం ఎక్కలేకపోవుచున్నారు కనుక సంబంధిత అధికారులు, బుడమేరు బ్రిడ్జిదగ్గర, మరియు లెనిన్ సెంటర్ దగ్గర వెంటనే 'బస్సు షెల్టర్' ఏర్పాటు చేయవలసినదిగా మనవి

- పమిడిమర్తి వెంకటరమణ,
విజయవాడ.

బుకాయింపులెందుకు?

రాష్ట్రముఖ్యమంత్రి ఎన్నికల నిబంధనలను అతిక్రమించారని ఎన్నికల సంఘం ప్రధాన అధికారి శ్రీ టి.ఎన్. శేషన్ స్పష్టంగా పేర్కొన్నా ముఖ్యమంత్రిగారు నిబంధనలను అతిక్రమించలేదని బుకాయించటం అర్థరహితంగా వుంది. ఎన్నికల సంఘం వరకూ ఎందుకు? ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సభ్యులు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగాన్ని ఏ విధంగా దుర్వినియోగ పరచిందీ, రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే వున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిపైనా, ఆయన మంత్రివర్గ సహచరులపైనా ఎన్నికల సంఘంవారు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

జి. ఆర్కె హైదరాబాద్

'ఎమ్‌సెట్ అప్లికేషన్లు

ఎమ్‌సెట్ పరీక్ష వాయిదాపడిన దృష్ట్యా పరీక్ష జరుగుటకు చాలా వ్యవధి ఉన్నందున ఎమ్‌సెట్ అప్లికేషన్ల అమ్మకాలు తిరిగి ప్రారంభించి పోయిన సారి అప్లయి చేసుకొనలేకపోయిన వారికి అవకాశము కల్పించవలసినదిగా కోరుతున్నాము.

పవన్‌కుమార్
గుణదల, విజయవాడ

గుంటూరులో కటౌటు చేసిన హత్య

ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డి భారీ కటౌట్ క్రింద గాయపడిన కమీషన్ వ్యాపారి ఒకరు గుంటూరులో చనిపోయినట్లు ఆంధ్రపత్రికలో వార్త విషాదకరమైనది. అసహజ అకాలమరణములు మిక్కిలి బాధాకరము. మరియునది కాంగ్రెసు ముఖ్యమంత్రి కటౌట్ క్రింద పడి మరణించుట మిక్కిలి గర్హనీయము. కారణము దేశప్రజల క్షేమమునకు వారి సుఖశాంతులకు తమ పార్టీయే దీక్షాబద్ధమై యున్నట్లు వారు చెప్పకొనుచున్నారు గనుక.

ఇది ఎన్నికల కాలము. భారీ కటౌట్లు ప్రతి పట్టణములోను ప్రతి గ్రామములోను వేలసెడి కాలము. ప్రజాస్వామ్యములో ప్రజలు నిత్యజాగరూకులైయుండనివో ప్రజలే బాధపడుదురు. ఎక్కడను ఏ పార్టీ నాయకుల కటౌట్లు వద్దని చెప్పవలెను. లేనిచో ఆ కటౌటు పార్టికి ఓట్లు వేయరాదని ప్రజలు నిశ్చయించుకొనవలెను. లేకపోతే పార్టీ నాయకులు వినరు. వారు వినినను కనినను ఆచరింపరు. కనుక ప్రజలేవారిచేత చేయించవలెను. అదియు గాక ఉత్సాహభరితులైన ఫోటా నాయకులు మంత్రుల యొక్కయు నాయకుల యొక్కయు 'మెహర్బాసి'కై పోటీపడి భారీ కటౌట్లు నెలకొల్పుదురు.

మంత్రి శ్రీ జాన్సీ, శాసనసభ్యుడు నర్సిరెడ్డిగారు ప్రమాదము జరిగిన లోజాన వచ్చినారనియు తర్వాత ఎవరు రాలేదనియు గుంటూరు నవవార్త విలేకరి కథనము, రాలేదని అనుకొనుట ఎందుకు? వచ్చి వారేమి చేయగిలరు? బ్రతికించేశక్తి శ్రీ జానిగారికిగాని కాంగ్రెసీకుగాని లేదు. ప్రజలు ఒత్తిడి చేసిన ఎక్స్‌గ్రేషియా చెల్లించెదరు. అది ప్రజాధనమేగదా! డబ్బు మూసి లేనిలోటును పూడ్చునా?

మరణానంతర కార్యక్రమమును గూర్చి గాదు ప్రజలలో చింతవలసినది. భారీ భారీ కటౌట్లు క్రింద అమాయకులైన ప్రజలుపడి అసహజ మరణము పొంది సన్నిహితులకు తీవ్రమనస్తాపము కలుగజేయకుండా చూడవలసిన బాధ్యత ప్రతికియున్న తోటి ప్రజలైన మనయందున్నది. ఆ కర్తవ్యతా బాధ్యతను ప్రజలు నిర్వర్తించవలెననియే నా కోరిక. ప్రజలకు ప్రాతినిధ్యము వహించి ప్రజల క్షేమమును చూడవలసిన రాష్ట్ర ప్రభుత్వముపై గూడ బాధ్యతయున్నది. రాష్ట్రములో భారీ కటౌట్ల ప్రతిష్ఠాపనము ప్రభుత్వము నిషేధించవలయును.

చిన్నకోట సుబ్బారాయుడు
మచిలీపట్నం

అఖిలభారత ఉపాధ్యాయఉద్యమంలో ఏ.పి.టి.ఎఫ్.

ఈ ఏడాది మార్చి నెలలో 'ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్' జనరల్ కౌన్సిల్ సమావేశం విజయవాడలో జరిగిన సందర్భంలో ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎడ్యుకేషనల్ అసోసియేషన్ (ఏ.ఐ.ఎఫ్.ఇ.ఏ.) అనే సంస్థకు ఈ కౌన్సిల్ నుండి వది మంది కౌన్సిలర్లు ఎన్నుకోబడి మార్చి 16, 17 తేదీలలో కాన్పూరు (ఉత్తరప్రదేశ్)లో జరిగిన కౌన్సిలు సమావేశంలో పాల్గొన్నారు. ఏ ఐ.ఎఫ్.ఇ.ఏ. స్వరూపం ఈ విధంగా వుంది.

ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎడ్యుకేషనల్ అసోసియేషన్స్ అనే సంస్థ 1925 వ సంవత్సరంలో స్థాపించబడింది. ఈ సంస్థనే ఏ.ఐ.యఫ్.ఇ.ఏ. అనియు లేక అఖిల భారత విద్యా సంస్థల సమాఖ్య అనికూడా అంటారు. భారతదేశంలోని అనేక రాష్ట్రాలకు చెందిన ఎలిమెంటరీ పాఠశాలలు, సెకండరీ పాఠశాలలు, కాలేజీల విశ్వ విద్యాలయాల అధ్యాపకులకు చెందిన 73 సంఘాలు ఈ సంస్థలో అనుబంధం పొంది ఉన్నాయి. దీనికి శ్రీ జి. చౌరాసియా (భోపాల్) అధ్యక్షులుగాను, శ్రీ హెచ్.కె. నాయక్ (కాన్పూరు) ప్రధాన కార్యదర్శిగాను ఉన్నారు.

1925 డిసెంబరులో కాన్పూరులో భారత స్వాతంత్ర్య సమరయోధులైన శ్రీమతి సరోజినీ నాయుడు అధ్యక్షతన ఏ.ఐ.యఫ్.ఇ.ఏ. ప్రథమ మహాసభ జరిగింది.

ఆనాటి అస్తవ్యస్త పరిస్థితులలో చిక్కుకొని ఉన్న భారత విద్యారంగాన్ని పరీక్షించుకొని క్రమయుక్తమయిన పద్ధతిలో తీర్చి దిద్దుకొనేందుకు, ఉపాధ్యాయవృత్తి భద్రత, భోధనా పద్ధతులలో కాలానుగుణమైన మార్పులు, ఉపాధ్యాయుల పదవీ విరమణానంతరము ఫలితాలు మొదలైన అవసరాలను తీర్చుకొని విద్యారంగాన్ని ప్రయోజనకరమైన రీతిగా నిర్వహించుకొనే ఉత్తమ లక్ష్యాల సాధనకే ఈ సంస్థను నెలకొల్పుకొనడం జరిగింది. ప్రతి సంవత్సరం వేలాదిమంది విద్యావేత్తలు, మేధావులు, అధ్యాపకులు పాల్గొన్న బహిరంగ సభలచే విద్యావికాసాన్ని కోరే తీర్మానాలు చేసి భారత ప్రభుత్వానికి సమర్పించి అమలు చేయవలసినదిగా కోరడం జరుగుతుంది.

"ఏ.ఐ.యఫ్.ఇ.ఏ. న్యూస్" అనే పేరుగల త్రైమాసిక పత్రికను ఈ మహాసంస్థ నిర్వహిస్తున్నది. దాదాపు 1940 సంవత్సరము నాటికి ఏ.ఐ.యఫ్.ఇ.ఏ.కు కాన్పూర్‌లో కీర్తిశేషులు శ్రీయుతులు డి.పి.భత్రీ, ఎ.యన్. ఝా, పి. శేషాద్రి అనే ముగ్గురు త్యాగమూర్తుల కృషి ఫలితంగా ఒకే శాశ్వత భవనం నిర్మించబడింది. ఈ రోజున ఆ భవనం విలువ దాదాపు ఒక కోటి డెబ్బది లక్షల రూపాయలు ఉంటుంది. ఈ భవనంలోనే వేలాది గ్రంథాలతో నిండిన గ్రంథాలయం కూడా ఉన్నది.

1944 సంవత్సరంలో తూర్పు గోదావరి జిల్లా తాపేశ్వరంలో స్థాపించబడి, 1947 సంవత్సరంలో గుంటూరులో శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్యచేత పునరుద్ధరించబడి, 1972 సంవత్సరంలో ఎలిమెంటరీ, సెకండరీ, కాలేజీ టీచర్లకి ప్రాతినిధ్యం వహించే అర్హత కల్గించుకొన్న ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1975 సంవత్సరంలో ఎ.ఐ.యఫ్.ఇ.ఏ.కు అనుబంధం చేయబడింది. ఆ సంవత్సరం నుండి యు.ఎ.పి.టి.యఫ్. అఖిల భారత ఉపాధ్యాయ ఉద్యమంలో భాగస్వామి కాగలిగింది.

1950 సంవత్సరంలో ఏర్పడిన భారత రాజ్యాంగంలో విద్య రాష్ట్ర ప్రభుత్వాలచే పరిపాలించబడే శాఖల జాబితాలో చేర్చబడింది. దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ స్వంత విద్యా ప్రణాళికలలో పరిపాలన సాగించుకొంటూన్న కారణంగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి బదిలీ కాబడినపుడు వారి బిడ్డల విద్యాభ్యాసం ఇబ్బందుల నెదుర్కోవలసి వచ్చింది. ఈ ఇబ్బందుల నివారణకుగాను దేశంలోని ప్రముఖ మేధావులు, విద్యావేత్తలు, అధ్యాపకులు విద్యను ఉమ్మడి జాబితాకు చేర్చుటే సరైన చర్యగా భారత ప్రభుత్వానికి కొన్ని సంవత్సరాల కాలం నుండి తెలియజేశారు.

1975వ సంవత్సరంలో భారత రాజ్యాంగానికి 42వ సవరణ తెచ్చిన అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విద్యను ఉమ్మడి జాబితాకు చేర్చారు. దీని ఫలితంగా విద్యను కేంద్ర ప్రభుత్వ ఆధ్యక్షతతో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తాయి.

విద్య ఉమ్మడి జాబితాకు చేర్చబడుటవలన భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలోను ఒకే విద్యా ప్రణాళికను అమలు చేయవచ్చును. కేంద్ర ప్రభుత్వంచే నియమించబడిన "ఈశ్వరీబాయి పటేల్ కమిటీ" నివేదిక ప్రకారమే 1979 జూలై నుండి మన రాష్ట్రంలో కూడా విద్యా ప్రణాళికలో మార్పు వచ్చింది.

అన్ని రాష్ట్రాలలోనూ ఒకేగ్రేడు విద్యార్హత లున్న వారికి ఒకే స్కేలు వేతనాన్ని వర్తింప చేయవచ్చును. దీని కారణంగా "ఛలోపాధ్యాయ కమిటీ నివేదిక" 1985 సంవత్సరంలో భారత ప్రభుత్వానికి సమర్పించబడింది. ఇందు జాతీయ వేతనాల స్కేళ్లు సూచించబడ్డాయి. వీనిని అమలు చేయించుకొనే కర్తవ్యం మన ముందున్నది.

జాతీయ విద్యా ప్రణాళికలు, జాతీయ వేతన వ్యవస్థ దేశం అంతా ఒకేవిధమైన సర్వీసు రూల్సు అమలు చేయించుకొనేందుకు విద్య ఉమ్మడి జాబితాకు చేర్చబడినందున సదవకాశం కల్గింది.

విద్య రాష్ట్ర ప్రభుత్వాలచేత పాలించబడి నంతకాలం విద్యా సమస్యలు రాష్ట్ర స్థాయిలో మాత్రమే వుంటాయి కనుక రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ ఉద్యమం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి, లేదా సంప్రదించడానికి సరిపడి ఉండేది.

